ప్రజాశక్తి

ఆదివారం 6 అక్టోబర్ 2024 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల



మారిటైమ్ బోర్డు ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న దామచర్ల సత్య

అట్టహాసంగా 'సత్య' బాధ్యతల స్వీకరణ

- మారిటైమ్ బోర్డు ఛైర్మన్‌గా అంత:కరణ శుద్ధితో పనిచేస్తా..: సత్య
- భారీగా తరలివచ్చిన మంత్రులు, ఎమ్మెల్యేలు, టిడిపి నాయకులు

5లో

రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా

డాక్టర్ నూకసాని బాధ్యతల స్వీకరణ

8లో



జెసిబితో టిప్పర్ కి మట్టి ఎత్తుతున్న దృశ్యం

ప్రకాశం-నెల్లూరు బోర్డర్‌లో గ్రావెల్ మాఫియా

- టిప్పర్ల ద్వారా భారీగా మట్టి తరలింపు
- ప్రభుత్వం మారినా అదే తీరు..
- మామూళ్ల మత్తులో అధికార యంత్రాంగం

ప్రజాశక్తి-శింగరాయకొండ

నెల్లూరు-ప్రకాశం బోర్డర్‌లో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు భూములపై గ్రావెల్ మాఫియా కన్నుపడింది. 24 గంటల పాటు గ్రావెల్‌లో తరలిస్తూనే ఉన్నప్పటికీ అధికార యంత్రాంగం మామూళ్ల మత్తులో పడి అటు వైపు వెళ్లడానికి కూడా వెనకడుగు వేస్తున్న పరిస్థితి శింగరాయకొండలో ఉంది. నెల్లూరు-ప్రకాశంకి బోర్డర్‌గా ఉన్న శింగరాయకొండ-కందుకూరు మధ్యలో మలినేని సుశీలమ్మ ఇంజనీరింగ్ కళాశాల వెనక వైపు ప్రాంతంపై గ్రావెల్ మాఫియా కన్ను వేసింది. ఆ ప్రాంతం అయితే అధికారులు ఒకరిపై ఒకరు చెప్పుకొని దాడులు చేయరన్న నేపథ్యంలో బోర్డర్‌ను ఎంచుకొని మాఫియా గ్రావెల్‌ను తరలిస్తోంది. అటు కందుకూరుకు, ఇటు శింగరాయకొండకి టిప్పర్ల ద్వారా గ్రావెల్‌లో తరలిస్తున్నారు.

గతంలో వైసిపి ప్రభుత్వ హయాంలో ఐదు సంవత్సరాల పాటు, ప్రస్తుతం టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా గ్రావెల్ మాఫియా ఎక్కడా ఆగిన పరిస్థితి కనిపించలేదు. పట్టించుకోవలసిన అధికార యంత్రాంగం మాత్రం ఆ జిల్లా ▶ 2లో

మార్కా'పుర'ంలో జీరో దందా.!



కూరగాయల మార్కెట్

- రూ.లక్షల్లో ప్రభుత్వ ఆదాయానికి గండి..
- అధికార పార్టీ నేతల జేబుల్లోకి ప్రజాధనం..

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కా'పుర'ంలో జీరో దందా మొదలైంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ రకం దందాకు అధికార పార్టీ నేతలు తెరలేపారు. ఈ అక్రమంతో మున్సిపాలిటీ ఖజానాకు చేరాల్సిన ఆదాయం కాస్తా.... అధికార పార్టీకి చెందిన ఒకరిద్దరి నేతల జేబుల్లోకి వెళుతోంది. మున్సిపల్ అధికారులకు ఈ కొత్త తరహా మోసం తెలిసినా కిమ్మనడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వచ్చింది. జూన్ 4న ఫలితాలు వెలువడిన మరుసటి రోజు నుంచే ఆ పార్టీ నేతలు ఆదాయ మార్గాల అన్వేషణలో మునిగిపోయారు. మున్సిపాలిటీ లోనూ ఒకరిద్దరు నేతలు అధికారాన్ని అడ్డు పెట్టుకొని మున్సిపల్ ఖజానాకు దక్కాల్సిన నిధులు జేబుల్లో నింపుకునే విధంగా ప్రణాళిక రచించారు. నాలుగు నెలలుగా అదే జరుగుతోంది. నెలకు రూ.5 లక్షలకు తగ్గకుండా ఇప్పటి వరకు రూ. 20 లక్షల మేర ఆ ఒకరిద్దరు నేతలు వెన కేసుకోవడం జరిగిందని ప్రచారం జరుగుతోంది.

మార్కాపురం మున్సిపాలిటీలో ఆదాయ వనరుల్లో కూరగాయాల మార్కెట్, చేపల మార్కెట్, జంతు వధశాల, వీధి వ్యాపారాలు కూడా ఉన్నాయి. వీటి ద్వారా ఏటా రూ.40 లక్షల మేర రాబడి వస్తోంది. వీటిని వేలం ద్వారా ఎవరు ఎక్కువ పాట పాడితే వారికి పన్నులు వసూలు చేసే హక్కులు కల్పిస్తారు. వేలంలో దక్కించుకున్న వారు ఏడాది పాటు ఈ విధంగా వసూలు చేసుకోవాల్సి ఉంది. వేలంలో పాట పాడిన మొత్తాన్ని మున్సిపాలిటీకి జమ చేయడం జరుగుతుంది.

గత ఏడాది కూరగాయల మార్కెట్ పాట రూ.37,26,672కు చేరింది. చేపల మార్కెట్ వేలం పాట ద్వారా రూ.1,15,332కు చేరింది. జంతువధశాల వేలం పాట ద్వారా రూ.2,96,004కు చేరింది. ఈ ఏడాది పాట దీన్ని మించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఏటా పట్టణం విస్తరిస్తోంది. దానికి తగ్గట్టుగా పాట జరుగుతుందని అధికారుల అంచనా.

అందుకు భిన్నంగా మార్కాపురం మున్సిపాలిటీలో కూరగాయల మార్కెట్, జంతు వధశాల, చేపలమార్కెట్, వీధి వ్యాపారాలు సాగిస్తున్న వారి నుండి పన్నులు వసూలు జరుగుతోంది. రాష్ట్రంలో జూన్ 4న ఎన్నికల ఫలితాలు వెలువడిన మరుసటి రోజు నుండి జీరో దందా మొదలైంది. వేలం పాట లేకుండా పోయింది. మున్సిపాలిటీకి పైసా చెల్లించాల్సిన అవసరం లేకుండా ఒకరిద్దరు అధికార పార్టీ నేతలు ప్రజల నుండి, వ్యాపారుల నుండి పన్నులు వసూలు చేసుకుని జేబులు నింపుకుంటున్నారు. మున్సిపాలిటీ ఖజానాకు మాత్రం పైన పేర్కొన్న విభాగాల నుండి పైసా కూడా జమ కావడం లేదు. నాలుగు నెలలు అంటే ఏడాదిలో ఒక భాగం కాలం పూర్తయింది. ఈ లెక్కన రూ.10 లక్షలు మేర ప్రజాధనం సొంతానికి చేరింది. ఇంత నష్టం జరుగుతున్నా మున్సిపల్ అధికారులు వేలం పాటలు నిర్వహించాలన్న ▶ 2లో

ఎస్టీలందరికీ 'ఆధార్' ఉండేలా ప్రత్యేక డ్రైవ్

అధికారులతో కలెక్టర్ వెంకటమురళి



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఎస్టీలందరికీ ఆధార్ కార్డులు ఉండేలా వారం రోజులు జిల్లాలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి కోరారు. ఆదివాసి దినోత్సవంలో చర్చించిన అంశాల అమలు తీరుపై అనుబంధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో శనివారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ఎస్టీల ఆవాస ప్రాంతాలలో అధికారులు వీధి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బాపట్ల జిల్లాలో 65 వేల మంది ఎస్టీలు ఉన్నట్లు గుర్తించామన్నారు. 42 ఆవాస ప్రాంతాలలో అధిక జనాభా ఉన్నట్లు ప్రాథమిక అంచనా వేశామన్నారు. పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదలైన నేపథ్యంలో ఎస్టీ కాలనీలలో కనీస సదుపాయాలు కల్పించాలని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించాలంటే విధిగా ఆధార్ కార్డులు ఉండాలన్నారు. ఈ నేపథ్యంలో 8వ తేదీ వరకు ఆధార్ కార్డుల జారీపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. అన్ని పంచాయతీలలో విస్తత ప్రచారం చేయాలన్నారు. మంగళవారం నుంచి 15వ తేదీ వరకు డ్రైవ్ కొనసాగించాలన్నారు. జనన ధ్రువీకరణ పత్రాల ప్రక్రియపై 9, 10 తేదీలలో తహశీల్దార్లు పంచనామా నిర్వహించాలన్నారు. తక్షణమే ఎస్టీలకు జనన ధ్రువీకరణ పత్రాలను ఆర్డీవోలు జారీ చేయాలన్నారు. 95 ఆధార్ నమోదు కేంద్రాలు ఆయా సచివాలయం పరిధిలో నడుస్తున్నాయని, ఎస్టీలు అధికంగా ఉన్న ప్రాంతాలకు వాటిని తరలించాలన్నారు. ఇంటి స్థలాలు, రేషన్ కార్డులు లేని ఎస్టీలను గుర్తించి తక్షణమే వారికి మేలు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. 14 రోజుల్లో ఇంటి స్థలం లేని వారి వివరాలు, అవసరమైన భూమి వివరాలను ▶ 2లో

ప్రకాశం-నెల్లూరు బోర్డర్‌లో గ్రావెల్ మాఫియా

(మొదటిపేజీ తరువాయి)

తమది కాదంటే తమది కాదంటూ తప్పుకుంటున్నారు. శానంపూడి–కనుమల్ల మధ్యలో ఉన్న ఈ పొలాలను ఎంపిక చేసుకొని గ్రావెల్ మాఫియా చెలరేగిపోతున్నారు. జిల్లా యంత్రాంగం దష్టి పెడితే తప్ప ఈ మాఫియా ఆగే పరిస్థితి కనిపించడం లేదు. ఎక్కువ డబ్బులు ఆశ చూపి.. రైతుల వద్ద పొలాలు కొనుగోలు చేసి.. అందులో భారీగా తవ్వి.. గ్రావెల్ తీసుకొని పోవటం ద్వారా చుట్టుపక్కల ప్రాంతాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా, పోలీసులకు చెప్పినా పట్టించుకోవటం లేదని వాపోతున్నారు. గ్రావెల్ మాఫియాకు అడ్డుకట్ట వేసేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఎస్టీలందరికీ 'ఆధార్' ఉండేలా ప్రత్యేక డ్రైవ్

(మొదటిపేజీ తరువాయి)

ఇవ్వాలన్నారు. స్మశానాలు లేని ప్రాంతాలను గుర్తించి భూమి కేటాయించాలన్నారు. బాపట్ల పట్టణంలో సామాజిక భవనం ఏర్పాటుకు స్థలం గుర్తించాలని ఆర్డిఓను ఆదేశించారు. వారి జీవనోపాధి మెరుగుపరచడానికి 25శాతం రుణ సదుపాయం కల్పించాలన్నారు. మత్స్య వేటకు వెళ్తున్న 355 మంది ఎస్టీలను గుర్తించి సొసైటీలుగా ఏర్పాటు చేశామన్నారు. 50 సంవత్సరాలు దాటితే ఎన్టీఆర్ భరోసా పింఛన్ పొందడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని తక్షణమే దరఖాస్తులు చేయించాలన్నారు. ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాల జారీలో ఇతరులు అక్రమంగా ధ్రువీకరణ పత్రాలు పొందే అవకాశం ఉన్నందున నిశిత పరిశీలన చేయాలన్నారు. అధికారులకు సందేహం వస్తే రీసెర్చ్ మిషన్ కు ఫిర్యాదు చేయాలన్నారు. ప్రభుత్వ ఎస్టీ గహాలను సక్రమంగా నిర్వహించాలన్నారు. పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం చేపట్టాలని, నాణ్యత ప్రమాణాలతో భోజనం వండి పెట్టాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ప్రకాశరావు, బాపట్ల ఆర్‌డివో పి.గ్లోరియా, జిల్లా మత్స్యశాఖ అధికారి పి సురేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి రాజ్‌దెబోరా, ఆయా శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

వికలాంగునికి ట్రై సైకిల్ అందజేత

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్



ట్రై సైకిల్ అందజేస్తున్న కలెక్టర్

ఓ వికలాంగునికి బ్యాటరీతో నడిచే ట్రై సైకిళ్లను కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా శనివారం అ ం ద ్ జ ే శ ా ర ు. హనుమంతుని పాడు గ్రామానికి చెందిన బద్దిపూడి జాన్ బ్యాటరీతో నడిచే ట్రై సైకిళ్ళ ఇవ్వాలని కలెక్టర్‌ను మీకోసం కార్యక్రమంలో అభ్యర్థించారు. దీంతో కలెక్టర్, జెసి ఆదేశాల మేరకు జిల్లా వికలాంగులు, వయోవృద్ధులు, హిజ్రాలు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమకూర్చిన బ్యాటరీ నడిచే ట్రై సైకిల్ ను శనివారం ఒంగోలు కలెక్టరేట్‌లో బాధితునికి కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, జిల్లా వికలాంగులు, వయోవృద్ధులు, హిజ్రాలు సంక్షేమ శాఖ ఉపసంచాలకులు జి.అర్చన పాల్గొన్నారు.

పోలీస్ శాఖను ప్రజలకు చేరువ చేసేందుకే పల్లె నిద్ర

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాలతో జిల్లా పోలీస్ అధికారులు "పల్లె నిద్ర" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి జిల్లా పోలీస్ అధికారులు వారి పరిధిలోని గ్రామాలలో బసచేశారు. ఆ గ్రామంలోని ప్రజలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాల గురించి, సైబర్ నేరాలు జరుగుతున్న తీరును గురించి వివరించారు. హెల్మెట్ ఆవశ్యకత, రోడ్డు భద్రత నియమాల గురించి అవగాహన కల్పించారు. జూదం, కోడి పందేలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనే వారి వివరాలు, అక్రమ మద్యం, గంజాయి విక్రయాలకు పాల్పడే వారిని గురించిన సమాచారం స్థానిక ప్రజల నుండి తెలుసుకున్నారు. స్థానికంగా కొత్త వ్యక్తులు సంచరిస్తున్న, నివాసం ఉంటున్న, అసాంఘిక కార్యకలాపాలు గురించిన సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు లేదా 112, 100 నంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ప్రజలకు తెలిపారు.

మార్కా'పుర'ంలో జీరో దందా

(మొదటిపేజీ తరువాయి)

ఆలోచన చేయకపోవడం విమర్శలకు తావిస్తోంది.

ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావును ప్రజాశక్తి వివరణ కోరింది. వేలం పాట నిర్వహించలేదన్నారు. తాను ఇటీవలే బాధ్యతలు చేపట్టినట్లు చెప్పారు. ఈ విషయం ఇప్పుడే తెలిసిందన్నారు. త్వరలో వేలం పాట నిర్వహిస్తామన్నారు. వసూలు చేసిన సొమ్మును కూడా రికవరీ చేస్తామని సమాధానం ఇచ్చారు.

CHANGE OF NAME

I **SHAIK MUGBUL** W/O **SHAIK JILANI SAHEB** (old name) Resident of Behind panchayat office, Kanigiri, Prakasam Dt - 523230, Andhra Pradesh.

I have changed my name from **SHAIK MUGBUL** to **SHAIK MAGBUL** W/o **SHAIK JILANI SAHEB,** (New Name) Hence forth i will be known as **SHAIK MAGBUL**

మహారాజశ్రీ ఒంగోలు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No : 315/2018
IA No : 765/2022

కిలారి వెంకట రమణమ్మ ....వాది/ పిటిషనర్

వర్సెస్

1.అప్పల చంద్రరరావు (డైడ్)
2.అప్పల చెంచులక్ష్మి
W/o లేట్ అప్పల చంద్రరరావు వయస్సు 52 సంవత్సరాలు, 3.అప్పల రాజశేఖర్
S/o లేటు అప్పల చంద్రరరావు, వయస్సు 34 సంవత్సరాలు, 4.అప్పల మహేష్
S/o లేటు చంద్రరరావు వయస్సు 33 సంవత్సరాలు
5.అప్పల శ్రీకాంత్, S/o లేటు చంద్రరరావు, వయస్సు 31 సంవత్సరాలు
పై వారి అందరి చిరునామా చీర్వానుప్పలపాడు, నాగులుప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో కోర్టు వారు మీకు నోటీసులు పంపగా మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీ నోటీసు నిమిత్తం తేది 25-10-2024న మీకు వాయిదా వేసియూన్నారు కావున మీరు ఆరోజు ఉదయం 10:30 కు పై తెలిపిన కోర్టునకు స్వయంగా గాని లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెయను లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించ బడునని తెలియజేయడమైనది

// శ్రీ కోర్టు వారి అనుమతి మేరకు //

ఇట్లు
P.D.V.A లింకన్
అడ్వకేట్, ఒంగోలు
రిజిస్టరు నెంబర్ 430/86

పబ్లికేషన్ నోటీసు

మహారాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, ఒంగోలు

E.P No.71/2022
O.S.No.24/2017

మండువ సుజాతా ..D.H.R

వర్సెస్

కంభంపాటి సాయికృష్ణా అడ్వకేట్ ...J.D.R

పై కేసులో కంభంపాటి సాయికృష్ణ అడ్వకేట్,
తండ్రి శ్రీహరిరావు, R/o .D.No : 1-1-11,
ఐశ్వర్యనగర్, ఒంగోలు –523002, ప్రకాశం జిల్లా.

అను మీరు JDR అయినందువలన, మీరు మీ వద్ద స్తోమత యుండియు DHR కు కట్టవలసిన రూ. 3,95,848/– లు దరిమిలా వడ్డీని కట్టకపోవుటచే మీపై పై అరెస్టు E.P ని దాఖలు చేసి యున్నారు.

పై కేసులో ఎన్ని పర్యాయములు మీరు కోర్టు నోటీసులను తప్పుడు సమాచారంతో తీసుకొనక త్రిప్పిపంపించిన కారణములచే, శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పబ్లికేషన్ నోటీసు వేయించడమైనది. ముఖ్యముగా తెలుపు నది ఏమనగా పై కేసు మీ హాజరు నిమిత్తమై శ్రీ కోర్టు వారు తేది : 25–10–2024న వాయిదా వేసియున్నారు. కావున ఆ దినమున మీరు ఉదయం గం 10.30 నిముషాలకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని హాజరై సంజాయిషి చెప్పుకొనని యెడల మీపై కోర్టు ద్వారా తదుపరి చర్యలు తీసుకొబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
రాజారామ్.ఎమ్
ఎమ్.రాజలక్ష్మి
అడ్వకేట్స్, ఒంగోలు
సెల్ : **9440183051**

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్ మూలె గంగమ్మ భర్త వెంకటరెడ్డి (లేట్) కురిచేడు గ్రామ, కురిచేడు మండలం, ప్రకాశం జిల్లా అను వారి నుండి తగు సమాచారం పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

నా క్లయింట్ కురిచేడు గ్రామ సర్వే నెం. 250/2 నందు 102.865 చ॥గ॥లు గల ఖాళీ స్థలం యొక్క లింకు దస్తావేజు దరిశి సబ్ రిజిస్ట్రార్ నెం. 2788/2012ను ఫోటోస్టాట్ కాపీలు పొందు టకు తీసుకెళ్లు క్రమంలో కురిచేడు గ్రామంలోని సెంటర్‌లో గల శ్రీకన్యకాపరమేశ్వరి దేవాలయం దగ్గరతేది:25–09–2024న పోగొట్టు కోవడమైనది. మాక్లయింట్ సదరు దస్తావేజును ఎంత వెతికినను దొరికియుండలేదు. కావున ఈపబ్లిక్ నోటీసు ద్వారా యావన్మందికి తెలియచేయునద ఏమనగా సదరు పైచెప్పబడిన దస్తావేజు నెం:2788/2012 తేది. 16–07–2012ను ఎవరికి అయిన దొరికిన యెడల ఈ నోటీసు తేది నుండి 07 రోజుల లోపు నా క్లయింట్ వారి మొబైల్ నెం. 970149 6550 ద్వారా సంప్రదించికానీ, ఈ క్రింది చిరునామాలో సంప్రదించి అయినా ఇవ్వవలసినదిగా కోరడమైనది.

ఉప్పలపాటి దుర్గారావు బి.ఎ.ఎల్.ఎల్.బి.
అడ్వకేట్, కోర్టు సెంటర్, దరిశి
సెల్ నెం. **63058 19208**

ఇ.పి.నోటీసు

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి.నెం: 8/2023
ఇన్
ఓ.ఎస్. 173/2021

మలిపెద్ది శివకేశవరావు .... డి.హెచ్.ఆర్

వర్సెస్

చక్కా రామకృష్ణారావు............... జె.డి.ఆర్.

టు,
జె.డి.ఆర్.
చక్కా రామకృష్ణారావు, తండ్రి: బాలచెన్నయ్య,
వయసు: 57 సం॥, ఇంటి నెం: 3/396,
అరవిందఘోష్ వీధి,
మార్కాపురం టౌన్ అండ్ మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు ఇ.పి. డిహెచ్ఆర్ పెసిఫిక్ పర్‌ఫార్మెన్స్ డిక్రీని జె.డి.ఆర్‌పై పొంది రిజిష్టర్ నిమిత్తం పై కోర్టులో ఆర్డర్ 21 రూల్ 34 సి.పి.సి ప్రకారం దాఖలు చేసియున్నారు. కోర్టు వారు సమన్లు పంపిననూ జె.డి.ఆర్‌కు ముట్టక తిరిగి వచ్చినవి. కావున కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పబ్లికేషన్ వేయడమైనది. తేదీ:21-10-2024న ఉదయం నీవు స్వయముగా లేదా వకీలు ద్వారా హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా, మార్కాపురం సబ్.డి., మార్కాపురం మండలం, మార్కాపురం మున్సిపాలిటీ లోని సర్వే నెం: 249/1లో 120 చ.గ. కలిగిన 6వ నెంబరు ప్లాటుకు హద్దులు.

తూర్పు: చక్కా వెంగళమ్మ (డిహెచ్ఆర్ కొనుగోలు చేసినది)
దక్షిణం: రోడ్డు,
పడమర: భగ్గు వెంకటసుబ్బారెడ్డి గారి స్థలం.
ఉత్తరం: గుంటక పిచ్చిరెడ్డి గారి స్థలం.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: **21-10-2024**

పైడిమర్రి రామచంద్ర
అడ్వకేట్, మార్కాపురం.

CHANGE OF SURNAME

I, **VENKATA SURESH JILAKARRA** (Old Name), S/o. **RAMA MURTHY JILAKARA**, Resident of D.No. 6/91(A), Sri Nagar Colony 1st Lane, Kurnool Road, Ongole, Prakasam District - 523002, Andhra Pradesh. I have changed my surname from **VENKATA SURESH JILAKARRA** (Old Name) to **VENKATA SURESH JILAKARA** (New Name) S/o. **RAMA MURTHY JILAKARA**, as per affidavit dated 04-10-2024 before public Notary, ONGOLE. Hereafter my name is known as **VENKATA SURESH JILAKARA** (New Name) S/o. **RAMA MURTHY JILAKARA**

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No: 174/2023

రావిపాటి సుబ్బారావు ......వాది

Vs

కొండ్రు నరసింహారావు .... ప్రతివాది

To

కొండ్రు నరసింహారావు S/o పుల్లయ్య
Employee, APSRTC,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

పై దావాలో వాది నీపై బాకీ రాబట్టుకొను నిమిత్తం దావా దాఖలు చేసి నీకు ఎన్ని మార్లు నోటీసు పంపించినను తీసుకొనక కాలయాపన చేయు చున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా నీకు నోటీసు జారీ నిమిత్తం వాయిదా 13–11–2024 తేది కి వేసి ఉన్నారు. ఆరోజు ఉదయం 10.30 ని.లకు మీరు క్షేమంగా గాని, ప్లిడర్ ద్వారా గాని హాజరు పడి మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల నీ పరోక్ష మందు వాయిదా తీర్మానించబడునని తెలియపరచ డమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

అద్దంకి **కరి రామకృష్ణారావు,**B.A.,L.L.B
05–10–2024 వాది తరఫు అడ్వకేట్

కోర్టు వారి సమనులు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు అద్దంకి

O.S.No: 55/2024

కెనరా బ్యాంకు కొరిశపాడు బ్రాంచ్ తరుపున మేనేజర్ గారు ......వాది

మరియు

గరికె రాజేష్ మరొకరు ....ప్రతివాదులు

To.

2వ ప్రతివాది) :ఉసురుపాటి శ్రీనివాసరావు
తండ్రి పుల్లయ్య, ఎస్సీ బాయ్స్ హాస్టల్,
కొరిశపాడు గ్రామం, మరియు మండలం,
బాపట్ల జిల్లా.

ప్రతివాదులైన అయిన మీపై, వాది అయిన కెనరా బ్యాంకు కొరిశపాడు వారు తమ బాకీ రాబట్టు కోనుటకు, మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో O.S No: 55/2024 దావా వేయగా, 2వ ప్రతివాది అయిన మీకు అనేక పర్యాయ ములు దావా సమన్లు పంపినను తీసుకోనకుండా కాలయాపన చేయుచున్నదున, కోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు సమన్లు జారిచేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున తేది :19–11–2024న ఉదయం గం 10:30ని.లకు మీరు స్వయం గా గాని, లేక మీ తరుపున న్యాయవాది గారి ద్వారా గాని, పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల తెలియజేసుకోనవలయును. లేని యడల సదరు దావాను మీ పరోక్షమున విచా రించి తీర్మానించబడునని తెలియజేయదమైనది.

వాయిదా తేది: 19–11–2024
అద్దంకి
తేది : 05–10–2024

ఇట్లు
నాదెండ్ల దశరథరామయ్య
వాది తరుపు అడ్వకేట్
సెల్ నెంబర్: **9701488099**

మహారాజశ్రీ మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం: 270/2024

జాగర్లమూడి శేషయ్య ...... వాది

వర్సెస్

జాగర్లమూడి శివకృష్ణ ..... ప్రతివాది

టు,
జాగర్లమూడి శివకృష్ణ,
తండ్రి: రెండవ వెంకటేశ్వర్లు
హిందూ, వ్యాపారం, అమానుగుడిపాడు,
యర్రగొండపాలెం.

పై నెంబరు దావాను వాది, ప్రతివాదిపై ప్రామిసరీ నోటు బాకీ నిమిత్తం దాఖలు చేయగా, ఎన్ని పర్యాయములు సమన్లు జారీ చేసిననూ నీకు ముట్టని కారణం చేత కోర్టు వారు పేపరు ప్రకటన కొరకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున తేదీ: 18–10–2024న ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా కానీ, మీ వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందున కేసు తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: **18–10–2024**

ఆర్.శ్రీకృష్ణయ్య
అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ ఒంగోలు 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

ఓ.యస్.నెం.890/2021

మధ్యలో :

దుంపా రమాదేవి ...వాది

మరియు

యలగాల వెంకటేశ్వర్లు ... ప్రతివాది

టు :–
యలగాల వెంకటేశ్వర్లు, తండ్రి నరసయ్య,
అనుబ్రోలువారిపాలెం గ్రామం,
కొరిశపాడు మండలం, బాపట్ల జిల్లా.

పై నంబరు దావాలో ప్రతివాది అయిన మీకు ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా దావా సమను నోటీసులు పంపిననూ, వాటిని తీసుకొననందున కోర్టువారు మీకు దావా సమను నోటీసులు జారీచేయు నిమిత్తము తేది 14–10–2024న వాయిదా వేసి సదరు వాయిదాను ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియ జేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున మీరు పై తెలిపిన వాయిదా రోజున ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయముగా గానీ, లేదా న్యాయవాది ద్వారా గానీ, పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచు కొనగలరు. లేని యెడల కోర్టువారు మీకు పరోక్షముగా తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 14–10–2024.

ఇట్లు
గుడిపూడి సురేంద్ర, B.Sc., LL.B.,
యం.ప్రమోద్,
జె.అనిల్ కుమార్
వాది తరఫున న్యాయవాదులు
ఒంగోలు, ప్రకాశం జిల్లా.



నారు శుద్ధి చేసే ప్రక్రియను వివరిస్తున్న ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది

బీజామృతంతో నారు శుద్ధి

ప్రజాశక్తి-టంగుటూరు

రైతు సాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ న్యాచురల్ ఫార్మింగ్ ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో టంగుటూరు మండలం కొనిజేడు గ్రామంలో బీజామృతంతో వరి నారు శుద్ధి చేసే ప్రక్రియపై రైతులకు వివరించారు. నారు శుద్ధి చేసు కోవడం వల్ల ఉపయోగాలు గురించి ప్రకృతి వ్యవ సాయం యూనిట్ ఇంచార్జ్ వెంకట్రావు రైతులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పంట వేసే ముందు అన్ని రకాల విత్తనాలకు కూడా విత్తన శుద్ధి చాలా అవసరం అన్నారు. నారు శుద్ధి చేసుకోవడం వల్ల భూమి నుంచి సంక్రమించే తెగుళ్లను అరికట్టవచ్చన్నారు. రైతులందరూ కూడా అన్ని రకాల పంటలకు బీజామృతంతో విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు. ఈ బీజామృతాన్ని మనం మన ఇంటి ఆవరణంలోనే తయారు చేసుకోవచ్చన్నారు. ఇది విత్తనాలు వేసే 12 గంటల ముందు తయారు చేసుకుంటే సరిపోతుందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమానికి రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఐసిఆర్పీలు హరిత, శతి, పద్మ పాల్గొన్నారు.

రెస్టారెంట్లలో మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - గిద్దలూరు

రెస్టారెంట్‌లలో నిబంధనలకు విరుద్ధంగా మద్యం సిట్టింగులు ఏర్పాటు చేసినా, మద్యం విక్రయాలు నిర్వహించినా కఠిన చర్యలు తప్పవని గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్ హెచ్చరించారు. శనివారం పట్టణంలోని పలు రెస్టారెంట్లలో ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ నిర్వాహకులతో సిఐ సురేష్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా మద్యం సిట్టింగుల ఏర్పాటు, అనధికార మద్యం విక్రయాలు చేపట్టడం చట్ట రీత్యా నేరమని తెలిపారు. ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించి మద్యం సిట్టింగుల ఏర్పాటు, అనధికార మద్యం విక్రయాలు చేపడితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

దళిత కుటుంబంపై దాడి చేసిన వారిని

వెంటనే అరెస్టు చేయాలి

సిపిఎం, కెవిపిఎస్ డిమాండ్



ఆసుపత్రిలో బాధితులను పరామర్శిస్తున్న సిపిఎం, కెవిపిఎస్ నేతలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం శానంపూడి గ్రామంలో దళిత కుటుంబంపై దాడి చేసిన వారిపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని సిపిఎం, కెవిపిఎస్ డిమాండ్ చేసింది. శనివారం కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో దాడిలో గాయాలైన నాగేంద్రమ్మ కుటుంబాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జాలా అంజయ్య, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రఘురాం, జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, వి.మోజేష్, జె.సురత్నం, బ్రహ్మయ్య పరామర్శించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శానంపూడి గ్రామంలో పొలం విషయంలో కూతల నాగేంద్రమ్మ అనే మహిళ కుటుంబంపై అదే గ్రామానికి చెందిన నరాల చిన్నమాలకొండయ్య, నరాల వెంకటేశ్వర్లు, నరాల రమేష్, నరాల కోటయ్య, నరాల మహేష్, నరాల అంకమ్మ, నరాల రవణమ్మ అనే వారు ఆ భూమి తమ దేనంటూ ఆ దళిత కుటుంబాన్ని పొలంలోనికి రానివ్వకుండా శుక్రవారం కత్తులతో వచ్చి దాడి చేశారని, ప్రాణాలను అరిచేతులో పెట్టుకొని అక్కడ నుంచి పరుగులు తీస్తూ రోడ్డు మీదకు వచ్చి 108 వాహనంలో కందుకూరు ఆసుపత్రికి వెళ్లారని తెలిపారు. ఈ విషయంపై పోలీసు యంత్రాంగం, ప్రభుత్వం సత్వరమే స్పందించి సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించి బాధితులకు రక్షణగా నిలబడాలని కోరారు.

గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు

బిల్లులు ఇవ్వకపోతే ఎలా..?

సర్వసభ్య సమావేశంలో పైడిపాడు సర్పంచి ఆగ్రహం



ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సర్పంచి భాస్కర చౌదరి

ప్రజాశక్తి-టంగుటూరు

గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు ఇవ్వకపోతే ఎలా అని పైడిపాడు గ్రామ సర్పంచి నాగినేని భాస్కర్ చౌదరి ఆగ్రహం వ్యక్తం చేశారు. జరుగుమల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి బెల్లం నిర్మల సత్యన్నారాయణ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా పైడిపాడు సర్పంచి మాట్లాడుతూ జరుగుమల్లి ఈఓపిఆర్‌డీ చేసిన పను లకు బిల్లులు ఇవ్వడం లేదన్నారు. అభివృద్ధి పనులు ఎలా కొనసాగించాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు. జరుగుమల్లి మండలంలో 5,900 మంది రైతులు పీఎం కిసాన్ పథకం ద్వారా నగదు తీసుకోనున్నారని వ్యవసాయాధికారి యుగంధర రెడ్డి తెలిపారు. నగదు రానివారు ఎవరైనా వుంటే తనకు తెల పాలన్నారు. వ్యక్తిగతంగా రైతులు యంత్ర పరికరాలు అడు గుతున్నారని, ఇవ్వటానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గోకులం షెడ్లు నిర్మాణానికి 90 శాతం సబ్సిడీ ఇవ్వనున్నట్లు పశువైద్యాధికారి శ్రావణి తెలిపారు. ప్రధానమంత్రి సూర్యఘర్ సోలార్ ప్యానల్ ఏర్పాటుకు మండలంలోని పాలేటిపాడు గ్రామాన్ని ఆదర్శంగా తీసుకున్నట్లు తెలిపారు. గృహ వినియోగదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ అధికారి హర్షిత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పులి భిక్షాలు, ఎంపీడీవో వి.ఎమ్. రమణమూర్తి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ కిశోర్, పిఆర్ ఏఈ శేషగిరి, పలువురు సర్పంచులు, ఎంపిటిసీలు పాల్గొన్నారు.

బైకును ఢీకొన్న లారీ.. ఒకరు మృతి

ప్రజాశక్తి-శింగరాయకొండ



మృతి చెందిన భాస్కర్

శింగరాయకొండ జాతీయ రహదారి పరిధిలోని కందుకూరు రోడ్డు ఫ్లైఓవర్ వద్ద శనివారం మోటార్ బైక్‌ను లారీ ఢీ కొట్టిన సంఘటనలో ఒకరు మృతి చెందారు. కావలికి చెందిన మక్కి భాస్కర్ అనే వ్యక్తి మోటార్ బైక్ మీద ఒంగోలుకు వెళుతుండగా ఐషర్ లారీ మోటార్ బైకును ఢీకొట్టింది. మోటార్ బైక్ మీద ఉన్న భాస్కర్ రోడ్డు మీద పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. అక్కడనుంచి 108లో వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలో భాస్కర్ మృతి చెందినట్లు సిబ్బంది తెలిపారు. ఎస్ఐ బి.మహేంద్ర ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మృతి చెందిన డానియల్

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

మాదిరెడ్డిపాలెం వద్ద టైర్ పగిలి ఆటో బోల్తా

ప్రజాశక్తి-పొదిలి

మండలంలోని మార్కాపురం రహదారిలో మాదాలవారి పాలెం గ్రామం వద్ద శనివారం జరిగిన ప్రమాదంలో కొనకన మిట్ల మండలం తువ్వపాడు గ్రామానికి చెందిన పందీటి దానియల్(60) మృతి చెందాడు. స్థానిక ఎస్ఐ వి.వేమన తెలిపిన వివరాల ప్రకారం.. చౌటపల్లి గ్రామానికి చెందిన సిరిగిరి రమేష్ తన ఆటోలో చౌటుపల్లి నుంచి పొదిలికి బాడుగ నిమిత్తం నలుగురిని ఎక్కించుకొని పొదిలికి వస్తున్నాడు. ఈ క్రమంలో ఆటో మాదిరెడ్డిపల్లి గ్రామం దగ్గరకు వచ్చేసరికి ముందు టైరు పంచర్ అయి ఆటో అదుపుతప్పి పక్కకి పడిపోయింది. ఈ సంఘటనలో ఆటోలో ఉన్న పందీటి డానియల్‌కు కుడిచేయి విరిగింది. మిగతా ముగ్గురికి ఎటువంటి గాయాలు కాలేదు. క్షతగాత్రుడిని పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. పొదిలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అన్నపూర్ణాదేవిగా వల్లూరమ్మ దర్శనం

ప్రజాశక్తి-టంగుటూరు

మండలంలోని వల్లూరమ్మ దేవాలయంలో శరన్నవరాత్రు లలో భాగంగా భక్తులకు అన్నపూర్ణాదేవి అలంకారంలో దర్శన మిచ్చారు. వల్లూరమ్మ వారికి పూజలు, అభిషేకాలు, కుంకు మార్చనలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. దేవాలయ కార్య నిర్వహణాధి కారి బి.రమేష్ భక్తులకు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



అన్నపూర్ణాదేవిగా వల్లూరమ్మ తల్లి

మోటుమాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

కొత్తపట్నం-ప్రజాశక్తి



మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ సుంకర సాయిబాబా


కొత్తపట్నం మండలం మోటుమాల గ్రామంలో ఒంగోలు ఇందిరా ప్రియదర్శిని న్యాయ కళాశాల ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సదస్సుకు అడిషనల్ ఎస్పీ సుంకర సాయిబాబా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ న్యాయ కళాశాల విద్యార్థులు ఎలాంటి విజ్ఞాన సదస్సులు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. చట్టాలపై అవగాహన కల్పించడం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని తెలియజేశారు. చట్టాలపై ప్రజలు ఎక్కువ అవగాహన పెంచుకునే విధంగా ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదం పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడూరి గోపి, కొత్తపట్నం ఎస్ఐ వి.సుధాకర్, కళాశాల ఈసీ మెంబర్ మహేష్, కళాశాల ప్రిన్సిపాల్ కె.నటరాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలు ఉంటాయనే అపోహలొద్దు

పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు

ప్రజాశక్తి-మద్దిపాడు

వచ్చే ఏడాది కూడా పొగాకుకు సరసమైన ధరలు ఉంటాయని రైతులు అపోహలు పెట్టుకోవద్దని పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు అన్నారు. మండల పరిధిలోని వెల్లంపల్లిలో శనివారం పొగాకు వేలం ముగింపు సందర్భంగా రైతుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్నటి వరకు అంతర్జాతీయ మార్కెట్లో పొగాకు సరైన ధరలు ఉన్నాయని అన్నారు. ఈసారి పొగాకు ధరలు అనుకూలంగా ఉంటాయన్న ఉద్దేశంతో ఎక్కువ మంది రైతులు పరిమితికి మించి పొగాకు సాగు చేసి ఇబ్బందులు పడవద్దని సూచించారు. మార్కెట్లో 14.61 మిలియన్ కిలోల పొగాకు కొనుగోలు జరిగిందని తెలిపారు. అత్యధిక ధర రూ.364 లు పలికిందన్నారు. అనంతరం రైతులు శ్రీధర్ బాబును, పొగాకు బోర్డు అధికారులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో బోర్డు సెక్రటరీ డి.వేణుగోపాల్, లక్ష్మణ్ రావు, కృష్ణ శ్రీ, ఇతర మేనేజర్లు, రైతులు పాల్గొన్నారు.



శ్రీధర్ బాబుని సత్కరిస్తున్న రైతులు, బోర్డు అధికారులు



అచ్చిరెడ్డికి నివాళులర్పిస్తున్న అన్నా రాంబాబు

వైసిపి నాయకుడి మృతికి అన్నా రాంబాబు సంతాపం

ప్రజాశక్తి-తర్లుపాడు

మండల కేంద్రమైన తర్లుపాడు వైసిపి సీనియర్ నాయకుడు కోలగట్ల అచ్చిరెడ్డి అనారోగ్యంతో శుక్రవారం హైదరాబాదులోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని శుక్రవారం రాత్రి తర్లుపాడుకి తీసుకొచ్చారు. గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అచ్చిరెడ్డి మృతదేహాన్ని సందర్శించి, నివాళు లర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈయన కుమారుడు కోలగట్ల శ్రీనివాస్ వైసిపిలో క్రియాశీలకంగా పనిచేస్తున్నాడు. నివాళులర్పించిన వారిలో మండల వైసీపీ నాయకులు సూరెడ్డి రామసుబ్బారెడ్డి, మురారి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ గాయం శ్రీనివాస్ రెడ్డి, కోలగట్ల రామకృష్ణారెడ్డి, నడికట్టు బసిరెడ్డి, బీరెడ్డి వెంగలరెడ్డి, మెట్టు కృష్ణారెడ్డి, తదితరులు అచ్చిరెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.


ఇసుక రీచ్ పరిశీలిస్తున్న కలెక్టర్ జెవి మురళి

ఇసుక తవ్వకాల పరిశీలన

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని గాజులంక, జువ్వలపాలెం దగ్గర కృష్ణా నదిలో ఇసుక తవ్వకాలకు అనుకూల ప్రదేశాలను కలెక్టర్ జి వెంకట మురళి, సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ శనివారం పరిశీలించారు. ఆయన వెంట వివిధ శాఖల అధికారులు, తహశీల్దారు వెంకటేశ్వర్లు ఉన్నారు.


అన్న క్యాంటీన్‌కు విరాళం అందజేస్తున్న దృశ్యం

అన్న క్యాంటీన్‌కు విరాళం

ప్రజాశక్తి - వేటపాలెం

ఇంటర్మీడియట్ విద్యార్థి దేగల హితేష్ ప్రేమ్ సాయి పుట్టినరోజు సందర్భంగా చీరల అన్న క్యాంటీన్ నిర్వహణకు రూ.5వేల విరాళంను టిడిపి అధికార ప్రతినిధి మహేంద్రకు శనివారం అందించారు. ఈ సందర్భంగా మహేంద్ర నాథ్ మాట్లాడుతూ హితేష్ పుట్టినరోజు కు చిన్న వయసులోనే విరాళం అందించటం పట్ల అభినందించారు. ఉన్నత చదువులు చదివి సమాజాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. కార్యక్రమంలో హితేష్ తండ్రి కొత్తపేట విఆర్ఓ దేగల సత్యనారాయణ పాల్గొన్నారు.

డిప్యూటీ తహశీల్దారుగా శ్రీకాంత్

ప్రజాశక్తి - వేటపాలెం


శ్రీకాంత్

డిప్యూటీ తహశీల్దారుగా శ్రీకాంత్ శనివారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీల్లో భాగంగా చిన్న గంజాం రీ సర్వే డిప్యూటీ తహశీల్దారుగా పనిచేస్తూ ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సత్వర సేవలు అందిస్తానన్నారు. విధి నిర్వహణలో సిబ్బంది సహాయ సహకారాలతో మెరుగ్గా పనిచేసి ప్రజల మన్ననలు పొందుతానని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యాలయ సిబ్బంది ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. ముందుగా ఆయన మర్యాద పూర్వకంగా తహశీల్దారు పి పార్వతీని కలిసి జాయినింగ్ రిపోర్ట్ అందజేశారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ జగదీష్, విఆర్ఒలు పాల్గొన్నారు.

7న ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి - అద్దంకి

స్థానిక బంగ్లా రోడ్డులోని భాష్యం స్కూల్ ఎదురుగా ఉచిత మెగా కంటి వైద్యశిబిరం జరుగుతుందని ప్రేమ ఐ కేర్ ఆప్టికల్స్ యాజమాన్యం తెలిపారు. ఈ వైద్య శిబిరం సోమవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. అద్దంకి పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. తమ ఆప్టికల్స్ 2వ వార్షికోత్సవం సందర్భంగా ఈ ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో రోగులను ఉచితంగా పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు. అర్హులైన పేదలకు ఆపరేషన్లు ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు. డిస్కౌంట్ ధరలోనే కళ్ళజోళ్ళు అందించనున్నట్లు తెలిపారు. వివరాలకు 9550637417 నంబర్లో సంప్రదించాలని కోరారు.

మత్స్యకారులు సంఘాలు ఏర్పాటు చేసుకోవాలి

ప్రజాశక్తి - రేపల్లె


యానాదులతో మాట్లాడుతున్న మత్స్యశాఖ అధికారి సైదానాయక్

యానాది మత్స్యకారులు మత్స్యకార సంఘాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా జీవనోపాధిని మెరుగు పర్చుకోవచ్చని మత్స్య శాఖ సహాయ సంచాలకులు సైదా నాయక్ తెలిపారు. మత్స్యకార సహకార సంఘాలు ఏర్పాటు గురించి మండలంలోని బొబ్బర్లంక గ్రామానికి చెందిన యానాది మత్స్యకారులకు శనివారం అవగాహన కల్పించారు. యానాది మత్స్యకారులు దశాబ్దాల కాలంగా కాలవలు, నదుల్లో చేపల వేట చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. కలెక్టర్ వెంకట మురళి ఆదేశాల మేరకు చేపల వేట జీవనంగా బ్రతుకుతున్న యానాదులకు సహకార సంఘాల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మత్స్యకార సహకార సంఘాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా వివిధ రకాల వలలు, ద్విచక్ర వాహనాలు, ఐస్ బాక్సులు, నాలుగు చక్రాల చేపల రవాణా వాహనాలు, పెన్షన్లు, పడవలు పొందవచ్చని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని యానాది మత్స్యకారులు ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో యానాది సంఘం రాష్ట్ర నాయకులు తిరుమలశెట్టి శ్రీను, జిల్లా అధ్యక్షుడు కోమరగిరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంకు శాఖ ప్రారంభం

ప్రజాశక్తి - బాపట్ల



మాట్లాడుతున్న బ్యాంక్ ఛైర్మన్ రాఘవేంద్రరావు

బాపట్లలో ది విశాఖపట్నం కో – ఆపరేటివ్ బ్యాంక్ నూతన శాఖను బ్యాంకు ఛైర్మన్ చలసాని రాఘవేంద్రరావు శనివారం ప్రారంభించారు. పట్టణంలోని ఎంజీ రోడ్డులో ఈ శాఖను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. 1916 ఫిబ్రవరి 5న 109 ఏళ్లకు పూర్వమే విశాఖపట్నం కేంద్రంగా ప్రజల భాగస్వామ్యంతో ఈ బ్యాంకును ప్రారంభించినట్లు తెలిపారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో 53 శాఖలతో కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 54వ శాఖను బాపట్లలో ప్రారంభించినట్లు తెలిపారు. 1,08,528 మంది సభ్యులతో బ్యాంకు శాఖలు కొనసాగుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో ఉప ముఖ్యకార్య నిర్వహణ అధికారి వివిబి వరలక్ష్మి, బ్యాంకు శాఖ కార్య నిర్వహణ అధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

రామానంద ట్రస్టు సహకారంతో
తాగునీటి ట్యాంకర్ల బహూకరణ

ప్రజాశక్తి - చీరాల


రామానంద సరస్వతి బహుకరించిన ట్రాక్టర్ నడుపుతున్న కొండయ్య

మండలంలోని వాడరేవు, ఇతర సముద్ర తీర ప్రాంత గ్రామాల్లో తాగునీటి సరఫరా కోసం వాడరేవు శ్రీశ్రీశ్రీ రామానంద సరస్వతి ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.15లక్షల విలువైన ఒక ట్రాక్టర్, ఒక్కొక్క టాంకర్ పదివేల లీటర్ల సామర్థ్యం కలిగిన రెండు నీటి ట్యాంకర్లను స్వామి రామానంద సరస్వతి చేతుల మీదుగా శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్యకు అందజేశారు. తొలుత ఆశ్రమం ఆవరణలోని రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం టాంకర్లకు సంబంధించిన ట్రాక్టర్ తాళాలను శాసన సభ్యులు కొండయ్యకు స్వామి రామా నంద సరస్వతి అందజేశారు. తాగునీటిని నింపిన టాంకర్ల ద్వారా వాడరేవు గ్రామంలో ప్రజలకు నీటి సరఫరాను ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాలకొండయ్య మాట్లాడుతూ ప్రజల అవసరాలు తీర్చేందుకు స్వామి వారి సహకారం అభినందనీయమని అన్నారు. గతం లోనూ సముద్ర తీర ప్రాంతంలో పర్యాటకుల రక్షణ కోసం బీచ్ బైకులు, వాచ్ టవర్ల ఏర్పాటు కు స్వామివారు చేసిన సహకారాన్ని గుర్తు చేశారు. ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో వాడరేవు పంచాయితీ అధికారులు, ఆశ్రమ మేనేజర్ నారా యణం సురేష్, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

రూ.3.30కోట్లతో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి - పంగులూరు


ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో పిఆర్ ఎఇ హనుమంతరావు

మండలంలో కొత్తగా 33పనులకు రూ.3.30కోట్ల నిధులు మంజూరైనట్లు పిఆర్ ఎఇ గడ్డం హనుమంతరావు తెలిపారు. ఈ 33 పనులు సిమెంట్ రోడ్లు లేవని తెలిపారు. ఒక్కో సిమెంట్ రోడ్డుకు రూ.10లక్షల చొప్పున మంజూరయ్యాయని తెలిపారు. మండలంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పనుల విషయంలో ఎక్కడ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు అలసత్వం వహించకూడదని చెప్పారు. నాణ్యతకు ప్రాధాన్యతనిచ్చి పనిచేయాలని అన్నారు. ప్రతిరోజు జరుగుతున్న పనులను ఆయా పరిధిలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పరిశీలనలో ఉండాలని అన్నారు. ఎక్కడ ఏ చిన్న లోపం జరిగిన సహించరాదని చెప్పారు. గ్రామాల్లో అంతర్గత రోడ్లుగా నిర్మించే ఈ సిమెంట్ రోడ్లు నాణ్యత లోపిస్తే ప్రజలు సహించాలని అన్నారు. ప్రభుత్వం మనకు ఇచ్చిన బాధ్యతను జాగ్రత్తగా నిర్వహించాలని అన్నారు. ఎక్కడ అలసత్వం వహించకూడదని చెప్పారు. మండలంలో ఇప్పటివరకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు మంచి పేరు ఉందని అన్నారు. భవిష్యత్తులో కూడా ఆ పేరును కాపాడుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.


పంటలు పరిశీలిస్తున్న ఎఒ వెంకటకృష్ణ

ఇకెవైసిపి పూర్తి చేయాలి

ప్రజాశక్తి - అద్దంకి

ఈకెవైసీ సోమవారానికి పూర్తి చేయాలని ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ శనివారం తెలిపారు. మండలంలో 8358 ఎకరాలు 100 శాతం ఈ పంట నమోదు చేశామని తెలిపారు. 99.6 శాతం ఇప్పటి వరకు ఇకెవైసి నమోదు చేశామని తెలిపారు. మండలంలో 10 మంది రైతులు పెండింగ్ ఉన్నారని తెలిపారు. కలవకూరులో సూపర్ చెక్ తనిఖీ నిర్వహించారు. మండలంలో ఎడిఎ, ఎఒకు 520 రికార్డులు సూపర్ చెక్ ద్వారా తనిఖీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూర్తయిన తరువాత సామాజిక తనిఖీ, గ్రామ సభ నిర్వహించి తుది జాబితాను గ్రామ సచివాలయం వద్ద ప్రచురించనున్నట్లు తెలిపారు.


ఎంపిడిఒకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంఈఓ దేవరాజ్

నూతన ఎంపిడిఒకు ఎంఇఒ శుభాకాంక్షలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఎంపిడిఒగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్‌వి రమణను ఎంఇఒ నీలం దేవరాజ్ శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని వివిధ పాఠశాలలు, ప్రభుత్వ పథకాల అమలు తీరు వంటి అంశాలపై ఎంపీపీ డివి లలిత కుమారితో కలిసి చర్చించారు. మండల అభివృద్ధికి ప్రభుత్వ పథకాల అమలుకు మండల స్థాయి అధికారులు అదరూ సహకరించాలని ఎంపిడిఒ కోరారు. కార్యక్రమంలో మండల పాలనాధికారి జలజ, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది, నాయకుడు మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


ఈ క్రాప్ నమోదును పరిశీలిస్తున్న ఎఒ రామకృష్ణ

ఈకెవైసీ చేయించుకోవాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

రైతులు సాగుచేసిన పంటలను తప్పనిసరిగా ఈక్రాప్ నమోదుతో పాటు ఈకెవైసీ కూడా చేయించుకోవాలని ఎఒ వై రామకృష్ణ సూచించారు. మండలంలోని పల్లెకోన గ్రామంలో సూపర్ సిక్స్ ఈ క్రాప్ నమోదును శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్రాప్ తో పాటు ఈకెవైసీ చేయించు కుంటేనే ప్రభుత్వ పథకాలు అందుతాయని అన్నారు. సాగుచేసిన రైతు, కౌలు రైతులు తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు చేయించుకొని వాటిని పరిశీలించుకోవాలని కోరారు. ఈకెవైసీ చేయించుకున్న వారు మాత్రమే ప్రభుత్వ పథకాలకు అర్హులని పేర్కొన్నారు. ఈ విషయాన్ని రైతులందరూ గమనించి తగిన జాగ్రత్త వహించాలని అన్నారు. కార్యక్రమంలో రేపల్లె ఎడిఎ విజయబాబు, భట్టిప్రోలు ఎఒ జి వీరయ్య, పల్లికోన మాజీ సర్పంచులు రాయన ప్రసాద్, మండవ రామ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

అట్టహాసంగా దామచర్ల సత్య బాధ్యతల స్వీకరణ

- మారిటైమ్ బోర్డు చైర్మన్‌గా అంత:కరణ శుద్ధితో పనిచేస్తా..: సత్య

- భారీగా తరలివచ్చిన మంత్రులు, శాసనసభ్యులు, టిడిపి నాయకులు



దామచర్ల సత్యకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న మంత్రులు స్వామి, గొట్టిపాటి



దామచర్ల జనార్ధన్, సత్యల ఆత్మీయ ఆలింగనం

ప్రజాశక్తి-శింగరాయకొండ

రాష్ట్ర మారిటైమ్ బోర్డు ఛైర్మన్‌గా దామచర్ల సత్యనారాయణ (సత్య) మంగళగిరిలోని రాష్ట్ర మారిటైమ్ బోర్డు కార్యాలయంలో అట్టహాసంగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం మంగళగిరి రాయల్ కన్వర్షన్ హాల్‌లో సభ నిర్వహించారు. ముందుగా మారిటైమ్ బోర్డు ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సత్యకు రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, డాక్టర్ డోలాశ్రీ బాల వీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్ధన్‌రెడ్డి, కొండపల్లి శ్రీనివాస్, కొల్లు రవీంద్ర, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు శ్రీకష్ణదేవరాయలు శుభాకాంక్షలు తెలిపారు. శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు, డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, బియన్.విజయ్‌కుమార్, ఎంఎం కొండయ్య, దూళిపాళ్ల నరేంద్ర, చింతమనేని ప్రభాకర్, రఘురామకష్ణరాజు, గర్ని రామాంజనేయులు, జూలకంటి బ్రహ్మానందరెడ్డి, నక్క ఆనందబాబు, ఏలూరి సాంబశివరావు, కూన రవికుమార్, మత్తెన రామరాజు, భాష్యం ప్రవీణ్, ఇన్‌చార్జిలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, గూడూరి ఎరిక్షన్‌బాబు, ఎమ్మెల్సీ రాంభూపాల్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర హాజరై సత్యకు శుభాకాంక్షలు తెలియజేశారు. సభలో దామచర్ల సత్య మాట్లాడుతూ మారిటైమ్ బోర్డును అభివద్ధి చేసేందుకు అంత్ణకరణ శుద్ధితో కషి చేస్తానన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుసంధానంతో అభివద్ధి చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని తెలిపారు. పార్టీలో కష్టపడి పని చేస్తే.. తెలుగుదేశం పార్టీ ఆ కష్టానికి తగ్గ ప్రతిఫలం ఇస్తుందని చెప్పడానికి ఇదే ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కు దామచర్ల సత్య కతజ్ఞతలు తెలిపారు. దామచర్ల సత్య బాధ్యతల స్వీకరోత్సవ కార్యక్రమానికిఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ప్రకాశం జిల్లా నుంచి, ముఖ్యంగా కొండపి నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలు మంగళగిరి తరలివెళ్లారు.

నూతన పాలసీ ద్వారా మద్యం షాపుల ఏర్పాటు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం



ఎక్సైజ్ సిఐ శ్రీనివాసులు

నూతన మద్యం పాలసీ ద్వారా జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు యర్రగొండపాలెం సర్కిల్ పరిధిలో యర్రగొండపాలెంలో ఐదు, పుల్లలచెరువులో మూడు, త్రిపురాంతకం ఐదు చొప్పున మొత్తం 13 షాపులకు టెండర్లకు ఆహ్వానించినట్లు సిహెచ్ శ్రీనివాసులు తెలిపారు. శనివారం యర్రగొండపాలెం పట్టణంలోని ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 9వ తేదీ వరకు టెండర్లకు గడువు ఉందన్నారు. 11వ తేదిన లాటరీ ద్వారా షాపులను కేటాయిస్తామని చెప్పారు. 12వ తేది నుంచి యధావిధిగా కొత్త షాపులు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఒక్కో షాపుకు రూ. రెండు లక్షలు చొప్పున రుసుము చెల్లించాల్సి ఉందన్నారు. కాగా ఒక్కో షాపుకు ఏడాదికి రూ. 65 లక్షలు టర్నోవర్ చేయాల్సి ఉఉందన్నారు. ఆరు రాష్ట్రాల్లోని మద్యం విధానాలను ప్రభుత్వం అధ్యయనం చేసి మన రాష్ట్రంలో నూతన మద్యం పాలసీని అమలులోకి తెచ్చారన్నారు. ఎవరైనా నాటుసారా విక్రయించినా, తయారు చేసినా, గంజాయి లాంటివి విక్రయించినా శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

వంద లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండలంలోని నల్లగుంట్ల అటవీ పరిసర ప్రాంతాల్లో శనివారం ఎస్సై మహేష్ ఆధ్వర్యంలో నాటుసారా బట్టీలపై దాడులు నిర్వహించారు. నాటుసారా తయారీకి సిద్ధంగా ఉంచిన వంద లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. ఈ సంధర్భంగా ఎస్సై మహేష్ మాట్లాడుతూ మండలంలో నాటుసారా తయారు చేసినా, విక్రయించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మోహన్, గురుబాబు, బాలోజి తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం నేషనల్ ప్రతిభా అవార్డుకు ఎంపిక

ప్రజాశక్తి-పెద్దదోర్నాల



మల్లికార్జునరావు

పెద్దదోర్నాలలోని శ్రీ హర్ష ఇండియన్ హైస్కూల్ డైరెక్టర్ మూడమంచు మల్లికార్జునరావు అబ్దుల్ కలాం నేషనల్ ప్రతిభా అవార్డుకు ఎంపికయ్యారు. ఇంటర్నేషనల్ టీచర్స్ డే సందర్భంగా అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని ఈ నెల 20న నాగార్జున యూనివర్సిటీలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును ఆయన అందుకోనున్నారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, బంధుమిత్రులు అభినందనలు తెలిపారు.

మంత్రి లోకేష్‌ను కలిసిన మల్లయ్య

ప్రజాశక్తి-పెద్దదోర్నాల



మంత్రి లోకేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను ఉండవల్లిలోని ఆయన నివాసంలో ఒంగోలు పార్లమెంట్ టిఎన్‌టియూసి ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజకవర్గ సమస్యలపై మాట్లాడారు. నియోజకవర్గ ఇంచార్జి ఎరిక్షన్ బాబుకు, యర్రగొండపాలెం నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

పుల్లలచెరువు ఫిషర్‌మెన్ సొసైటీ కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-పుల్లలచెరువు



నూతన కమిటీ సభ్యులు

పుల్లలచెరువు ఫిషర్ మెన్ సొసైటీ కమిటీ ఎన్నిక ఎంపిడివో కార్యాలయంలో శనివారం ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షులుగా రెబ్బల పల్లి చిన్న వెంక టేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా మూరం కోటయ్య, కార్యదర్శిగా కసిం ద్రపు పుల్లయ్య, డైరెక్టర్లుగా ఎం వెంకట కోటయ్య, డి చంద్రయ్య, బి శ్రీను, వై మల్లిఖార్జునరావు, జి రామాంజి, ఆర్ మరియబాబులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టంగుటూరు ఎంపిడివో రవికుమార్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

నేటి నుంచి 'జార్జి'లో క్రికెట్ శిక్షణ

ప్రజాశక్తి-మార్కాపురం

స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సౌజన్యంతో ప్రకాశం జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆ కళాశాల క్రికెట్ సబ్ సెంటర్‌లో దసరా సెలవులు పురస్కరించుకొని యువతకు ఈ నెల 6వ తేదీ నుంచి 13వ వరకు కోచ్ బి.బాబూరావు ద్వారా నిర్వహించే ఉచిత క్రికెట్ శిక్షణా శిబిరంలో ఆసక్తి గల యువత పాల్గొనవచ్చునని ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజబాబు శనివారం ఓ ప్రకటనలో తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు మోహన్‌దాస్, కార్యదర్శి కరసాల నాగేశ్వరరావు పర్యవేక్షణలో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నారన్నారు. ఆసక్తి కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు సెల్ నెంబర్లు 8499066876, 9347721839 ద్వారా సంప్రదించాలని సూచించారు.

అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలి

- బాధితుడు 'లింగోజి'కి న్యాయం చేయాలి - మద్దతుగా గ్రామస్తుల ధర్నా

ప్రజాశక్తి-మార్కాపురం



ధర్నా చేస్తున్న బాధితుడు, గ్రామస్తులు

మార్కాపురం మండలం గజ్జలకొండ బస్టాండు సెంటరులో విలువైన స్థలాన్ని అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అక్రమంగా రిజిష్టర్ చేసుకున్నారని, అక్రమ రిజిస్ట్రేషన్‌పై విచారణ చేపట్టాలని, తనకు న్యాయం చేయాలని కోరుతూ గజ్జలకొండ గ్రామానికి చెందిన సిందే లింగోజిరావు స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా చేపట్టారు. బాధితుడికి మద్దతుగా ఆ గ్రామ ఎంపిటిసి ఎం.శ్రీనివాసరెడ్డి, నారు సుబ్బరాయుడు, బాబుల్‌రెడ్డి, సుబ్బారెడ్డి, గాలిరెడ్డి, చిన్న ఆదిరెడ్డి, బాపనరెడ్డి, వెంకటనర్సారెడ్డి, మహేష్, సాయి, నారు వెంకట రామిరెడ్డి తదితరులు నిలిచారు. ఈ సందర్భంగా బాధితుడు లింగోజిరావు మాట్లాడారు. 1941 నుంచి సర్వే నెంబరు 265లో 238 చ.గ స్థలం పూర్వీకుల ఆధీనంలో ఉందన్నారు. సమీప దాయాదు సిందే వెంకటేశ్వరరావు నుంచి తాను ఆ స్థలాన్ని కొనుగోలు చేసినట్లు చెప్పారు. ఆ స్థలంలో రేకుల షెడ్లు నిర్మించినట్లు చెప్పారు. ఆ స్థలం తన ఆధీనంలో ఉందన్నారు. అక్కడే నివాసం ఉంటున్నట్లు చెప్పారు. పంచాయతీలో పన్నులు చెల్లిస్తున్నామన్నారు. విద్యుత్ మీటర్లు కూడా తన పేరుతో ఉన్నాయన్నారు. గతంలో విఆర్‌ఓ, పంచాయతీ కార్యదర్శి కూడా తనదేనని ధృవీకరించారన్నారు. ఇటీవల ఆ స్థలాన్ని గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా ధృవపత్రాలు పుట్టించారన్నారు. గత నెల 26వ తేదీన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. తనకు ఉన్న ఆస్థి కూడా అదేనన్నారు. తన కుటుంబీకులకు జీవనాధారం అదేనన్నారు. తన ఆస్తిని కాజేయాలని కొందరు కుట్ర పన్నారని ఆరోపించారు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆ స్థలానికి సంబంధించిన వివరాలతో పాటు తనకు కలిగిన హక్కు పత్రాలతో అర్జీని మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట్ త్రివినాగ్‌కు అందించారు.


మాగుంట కుటుంబానికి కేంద్ర మంత్రి పరామర్శ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్



పార్వతమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కేంద్ర మంత్రి

మాగుంట కుటుంబ సభ్యులను కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి పొంగూరు నారాయణ, మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణ పరామర్శించారు. ఇటీవల మాజీ ఎంపి మాగుంట పార్వతమ్మ అనారోగ్యంతో మృతి చెందటంతో నెల్లూరు లోని వారి స్వగహంలో వారి కుటుంబ సభ్యులను మంత్రులు పరామర్శించారు. అనంతరం కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి పొంగూరు నారాయణ ఎమ్మెల్సీ వాకాటి నారాయణ, బిజెపి జిల్లా అధ్యక్షులు వంశీ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సురేష్ రెడ్డి, నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాగుంట పార్వతమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం మాగుంట కుటుంబ సభ్యులైన మాగుంట గీతలతా రెడ్డి, మాగుంట మమతమ్మ, మాగుంట నిఖిల్ రెడ్డి, మాగుంట సుబ్బరామరెడ్డి, మాగుంట సుమాలినిరెడ్డితో మాట్లాడారు. మాగుంట కుటుంబ సభ్యులను కందుకూరు మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు పరామర్శించారు. నెల్లూరులోని వారి నివాసంలో పోతుల రామారావు మాగుంట పార్వతమ్మ చిత్రపటానికి పూలమాలల వేసి.. నివాళులు అర్పించారు.



మాట్లాడుతున్న డిటి మల్లికార్జున నాయుడు

ఫ్రీ హోల్డ్ భూముల రికార్డులు సిద్ధం చేయాలి: డీటీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలో ఫ్రీ ఓల్డ్ భూములకు సంబంధించిన రికార్డులను సిద్ధం చేయాలని డిప్యూటీ తహశీల్దార్ నలగాటి మల్లికార్జున నాయుడు తెలిపారు. ఇప్పటి దాకా యర్రగొండపాలెం డిప్యూటి తహశీల్దార్‌గా విధులు నిర్వహించిన ఉప్పలపాటి విజయభాస్కర్ తర్లుపాడుకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో కొమరోలు డిప్యూటీ తహశీల్దార్‌గా పని చేస్తున్న నలగాటి మల్లికార్జుననాయుడు బదిలీపై యర్రగొండపాలెం వచ్చారు. శనివారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లు, విలేజ్ రెవెన్యూ సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా మల్లికార్జున నాయుడు మాట్లాడుతూ చుక్కల భూములకు సంబంధించిన రికార్డుల ఫైల్‌ను సిద్ధం చేయాలన్నారు. ప్రజల భూ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. సమావేశానికి హాజరుకాని వీఆర్వోలకు, సర్వేయర్లకు మెమోలు అందజేయనున్నట్లు చెపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

దొంగతనాలతో ప్రజల బెంబేలు

ప్రజాశక్తి - అద్దంకి



తలుపు పగులగొట్టిన దృశ్యం

పట్టణంలో వరుస దొంగతనాలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. కొద్ది నెలలుగా ఇంటిలో యజమానులు నిద్రిస్తుండగానే తలుపులు, తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడుతున్నారు. శుక్రవారం రాత్రి ఎల్‌ఈఎఫ్ నగర్‌లోని టి సుబ్బయ్య నివాసంలో ప్రధాన ద్వారం పగలగొట్టి ఇంటిలోకి వెళ్లి బీరువాను పగలగొట్టి రూ.లక్ష నగదు, ఎనిమిది సవరల బంగారాన్ని అపహరించుకుపోయినట్లు బాధితులు వాపోయారు. సమాచారం అందుకున్న సిఐ కృష్ణయ్య, ఎస్ఐలు ఘటనా స్థలానికి చేరుకొని దొంగతనం తీరును పరిశీలించారు. క్లూస్ టీం వేలిముద్రలను సేకరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.



పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు

పేకాట స్థావరాలపై దాడులు

ప్రజాశక్తి - రేపల్లె

పట్టణంలోని లక్ష్మి టాకీస్ సెంటర్లో పేకాట ఆడుచున్న 16మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.63910నగదు, 7బైకులు, 14ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు సిఐ మల్లికార్జునరావు తెలిపారు. అదుపులోకి తీసుకున్న వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు. నిషేధిత ఆటలు ఆడిన, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు అలాంటి వారిపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలపై నేరుగా తన సెల్ నంబర్ 9440796169 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

ఘనంగా దసరా ఉత్సవాలు

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని శ్రీ చక్ర సహిత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 53వ శరన్నవరాత్రి మహోత్సవం సందర్భంగా 3వరోజు లలితా దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పట్టణంలోని శ్రీ ధన్వంతరి దత్త పాదుకా క్షేత్రంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శ్రీ గాయత్రి అమ్మవారి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుండి శ్రీ ధన్వంతరి దత్తాత్రేయ స్వామివారికి ఉమా సహిత సచ్చిదానందేశ్వర స్వామి క్షీరాభిషేకం, మొదలైన పూజా కార్యక్రమాలు ఉయ్యాల సేవతో ముగిసింది. అనంతరం తీర్థప్రసాద వితరణ చేశారు.

ఆలయానికి విగ్రహం బహూకరణ

ప్రజాశక్తి - నగరం

మండల కేంద్రమైన నగరం శివారు శ్రీగిరిపురం వెంకటేశ్వరస్వామి దేవస్థానానికి వెలమవారిపాలెం డాక్టర్ క్రాప రాహుల్ కుమార్, గ్రామస్తులైన చిలకాని బుజ్జిబాబు, నెమలా వాసుబాబుల ద్వారా దుర్గాదేవి విగ్రహాన్ని శనివారం సమర్పించారు. గ్రామస్తుల ద్వారా 14 అంగుళాలు, 12కేజీలు బరువైన దుర్గాదేవి విగ్రహం సమర్పించిన సందర్భంగా డాక్టర్ క్రాప రాహుల్ కుమార్ మాట్లాడుతూ ప్రజలందరూ బాగుండాలని జరిగే దైవ కార్యక్రమాల్లో చారిత్రాత్మకమైన వెంకటేశ్వరస్వామి దేవస్థానానికి తమ గ్రామస్తుల ద్వారా దుర్గాదేవి విగ్రహాన్ని సమర్పించే అవకాశం తనకు దక్కడం ఆనంద దాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వర స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు, వెలమవారిపాలెం గ్రామస్తులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా సౌత్ జోన్ క్రీడాకారుల ఎంపిక

ప్రజాశక్తి - పంగులూరు



ఎస్ఆర్ఆర్ ఖోఖో అకాడమీలో ఆడుతున్న బాలికలు

సౌత్ జోన్ జాతీయ స్థాయి కేలో ఇండియా అండర్ 14 ఖోఖో బాలికల జట్టు ఎంపికైనట్లు ఖోఖో రాష్ట్ర కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి తెలిపారు. ఈ జట్టు ఈనెల 16, 17, 18 తేదీల్లో తమిళనాడులోని కోయంబత్తూర్‌లో జరిగే జాతీయ స్థాయి కేలో ఇండియా ఖోఖో పోటీల్లో పాల్గొంటాయని తెలిపారు. వీరికి ఈ నెల 7నుండి ఏపి సుబ్బారెడ్డి స్టేడియం నెల్లూరులో కోచింగ్ క్యాంప్ జరుగుతుందని తెలిపారు. ఇక్కడ క్రీడాకార్లకు అక్కడ శిక్షణ జరుగుతుందని చెప్పారు. వీరికి కోచ్‌గా సుకుమార్ వ్యవహరిస్తారని తెలిపారు. కార్యక్రమం లో రాష్ట్ర రిఫరీస్ బోర్డు కన్వీనర్ ఎంవిఎస్ఎస్ ప్రసాద్, బాపట్ల జిల్లా కోచ్ జె పాల్, ప్రకాశం జిల్లా కోచ్ డిఎల్ లక్ష్మీనారాయణరెడ్డి, కడప పీడీ పవన్ కుమార్, కృష్ణా జిల్లా పిడి సోమేశ్వరరావు, పిడి వి రఘుబాబు, సావిత్రమ్మ, లత, రత్తయ్య, శ్రీనివాసరావు, రాంబాబు, కె వీరాంజనేయులు, కె రామారావు, సోమశేఖరరెడ్డి పాల్గొన్నారు.

అండర్ - 14 బాలికల టీం క్రీడాకారులు

ప్రకాశం జిల్లాకు చెందిన ఎ హేమలత, బి ఐశ్వర్య, జి గురవమ్మ, నెల్లూరు జిల్లాకు చెందిన కె భవాని, ఎస్‌కె గ్యాబన్నిసా, శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఎం హారిక, జి చందన, చిత్తూరు జిల్లాకు చెందిన ఎం యువసాయి, విజయనగరం జిల్లాకు చెందిన ఎం ధనలక్ష్మి, ఎస్ హారిక, గుంటూరు జిల్లాకు చెందిన ఎస్‌కె మున్నిషా, కడప జిల్లాకు చెందిన జి హారిత, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన పివి గనిలక్ష్మి, అనంతపురం జిల్లాకు చెందిన కావేరి, కృష్ణా జిల్లాకు చెందిన వినీషా, కర్నూలు జిల్లాకు చెందిన హారిక ఎంపికయ్యారు.

అండర్ -17లో ఎంపికైన బాలికల జట్టు

ప్రకాశం జిల్లా నుండి ఎ పురందరేశ్వరి, టి సుస్మిత, నెల్లూరు జిల్లా నుండి కె పవిత్ర, ఎస్ స్రవంతి, విజయనగరం జిల్లా నుండి ఆర్ జాహ్నవి, అనంతపురం జిల్లా నుండి కె స్వప్న, శ్రీకాకుళం జిల్లా నుండి ఆర్ తనుజ, జి భవాని, ఎస్ తేజశ్రీ, కర్నూలు జిల్లా నుంచి పి అర్చనశ్రీ, కడప జిల్లా నుండి స్రవంతి, తూర్పుగోదావరి జిల్లా నుంచి బి యశ్విత, మణి చంద్రిక, కృష్ణా జిల్లా నుండి జి అనిత, గుంటూరు జిల్లా నుండి డి రంగమహాలక్ష్మి, విశాఖపట్నం జిల్లా నుండి పి జోష్న, చిత్తూరు జిల్లా నుండి సత్యవతి ఎంపికయ్యారు.

టైరు బండ్లతో తెచ్చి.. ట్రాక్టర్లకు నింపి..

యథేచ్ఛగా ఇసుక తరలింపు

ప్రజాశక్తి - భట్టిప్రోలు



టైరు బండ్లతో ఇసుకను డప్పు చేస్తున్న దృశ్యం

ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీని ప్రవేశపెట్టినప్పటికీ అది సక్రమంగా అమలు జరగకపోవడంతో ఇసుక కావలసిన గృహ నిర్మాణ లబ్ధిదారులు నానా అవస్థలు పడుతున్నారు. పేరుకే ఉచిత ఇసుక కానీ లబ్ధిదారులకు సకాలంలో అందకపోవటంతో బయట నుండి అక్రమంగా తరలించే ఇసుకకు ట్రాక్టర్ రూ.6వేల నుండి రూ.8వేలు చెల్లించాల్సి వస్తుందని వాపోతున్నారు. ఇది కూడా ఇసుక రీచ్‌లో నుండి టైరు బండ్లకు మాత్రమే అనుమతి ఉండటం ట్రాక్టర్లకు, లారీలకు ప్రవేశం లేకపోవడంతో అడ్డదారులు తొక్కటానికి ఆస్కారంగా మారింది. టైరు బండి ఇసుక భట్టిప్రోలుకు చేరటానికి రూ.వెయ్యి ధర పలుకుతుంది. మూడు టైరు బండ్ల ఇసుక ఒక ట్రాక్టర్‌కు నింపితే అది రూ.6వేల నుండి రూ.8వేల వరకు ట్రాక్టర్ ఇసుకను యజమానులు విక్రయించుకుంటున్నారు. ఈ విధానం సాక్షాత్తు భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ సమీపంలోని ఖాళీ ప్రాంతంలో నిర్విరామంగా కొనసాగుతుంది. టైరు బండ్ల నుండి యజమానులు కొనుగోలు చేసుకునే పరిస్థితి కూడా పూర్తిస్థాయిలో లేకపోవడంతో వారి జీవన భృతి కొరకు ఇలాంటి మార్గాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది. టైరు బండ్లు జువ్వలపాలెం, ఓలేరు నుండి మాత్రమే భట్టిప్రోలు, ఐలవరం గ్రామాల వరకు తరలించగలరు. అక్కడ నుండి నగరం, చెరుకుపల్లి వంటి ప్రాంతాలకు ఇసుక వెళ్లాలంటే ట్రాక్టర్లతోనే తరలించక తప్పదు. ఇలాంటి తరుణంలో రీచ్‌లో నుండి ట్రాక్టర్లు బహిరంగంగా తరలించుకునే పరిస్థితి లేకపోవడంతో ఇలాంటి అడ్డదారులు తొక్కల్సిన దుస్థితి ఏర్పడుతుందని వ్యాఖ్యలు చేస్తున్నారు. ఒకవేళ దూర ప్రాంతంలో ఉన్న ప్రభుత్వం కేటాయించిన రీచ్ నుండి ట్రాక్టర్లు తరలించడానికి ఇసుక నింపినందుకు, ట్రాక్టర్ బాడుకతో కలిపి రూ.6వేల నుండి రూ.7వేల వరకు బిల్లు రూపంలోనే చెల్లించాల్సి వస్తుందని వాపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రకటించిన ఉచిత ఇసుక పాలసీని పూర్తిస్థాయిలో అమలు చేసి గృహ నిర్మాణాల లబ్ధిదారులకు సకాలంలో ఇసుక అందే విధంగా చర్యలు చేపట్టాలని కోరుచున్నారు.

విద్యతో పాటు ఆరోగ్యానికీ ప్రాధాన్యత

ప్రజాశక్తి - పంగులూరు



తూర్పు తక్కెళ్ళపాడు అంగన్‌వాడీ కేంద్రం

విద్యతో పాటు ఆరోగ్యాన్ని కూడా ప్రాధాన్యతగా తీసుకొని పనిచేస్తున్నట్లు తూర్పు తక్కెళ్లపాడు అంగన్‌వాడీ కార్యకర్త ఎం నాగరాజ్యలక్ష్మి తెలిపారు. తూర్పు తక్కెళ్లపాడు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని శనివారం 'ప్రజాశక్తి' సందర్శించింది. పిల్లలు, బాలింతలు, గర్భవతులకు అవసరమయ్యే అన్ని రకాల పోషకాహారాలు కేంద్రం నుండి సకాలంలో అందిస్తున్నట్లు చెప్పారు. తమ వద్ద ప్రస్తుతం 12 మంది పిల్లలు, ముగ్గురు బాలింతలు, ఒక గర్భిణీ స్త్రీ వస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు ఆహారంతో పాటు, ఆట పాటలతో కూడిన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ఆహారం విషయంలో ప్రభుత్వం ఇచ్చిన మెనూను పాటిస్తున్నట్లు తెలిపారు. బాలామృతం, కోడిగుడ్లు, పాలు, బియ్యం, నూనె వంటివి సకాలంలో అందిస్తున్నామని అన్నారు. గర్భవతులు, బాలింతలు విషయంలో తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఆమె చెప్పారు. అధికారుల సహకారం, పర్యవేక్షణతో ఎలాంటి ఇబ్బంది లేకుండా కేంద్రాన్ని నడుపుతున్నామని చెప్పారు. దసరా సెలవుల వల్ల కొంతమంది పిల్లలు ఊళ్లకు వెళ్లారని తెలిపారు. అయినా క్రమం తప్పకుండా ఉదయం 9 గంటలకే కేంద్రాన్ని తీసి బాలింతలు, గర్భవతులకు ఇవ్వవలసిన ఫీడింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటలకల్లా పిల్లలందరినీ కేంద్రానికి తీసుకొస్తున్నామని అంగన్వాడీ కేంద్ర ఆయా మేడూరి కేజియా తెలిపారు. పిల్లల్ని అంగన్‌వాడీ కేంద్రంలో చేరిస్తే తమకు ఎలాంటి ఇబ్బంది లేదని తల్లిదండ్రులు తెలిపారు.



భట్టిప్రోలు ఎస్‌బిఐ ఎటిఎం

ఎటిఎం పనిచేయక ఇబ్బందులు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రస్తుత సమాజంలో చేతిలో డబ్బులు లేకపోయినా అకౌంట్ డబ్బులు ఉంటే చాలు. ఎక్కడికైనా ధైర్యంగా వెళ్లి తిరిగి రావచ్చనే భావన ప్రజల్లో ఉంటుంది. చేతిలో స్మార్ట్ ఫోన్ దానిలో ఫోన్ పే ఉంటే వారికి డబ్బులు లేకపోయినా మనో ధైర్యం కలుగుతుంది. ఇలాంటి తరుణంలో గత ఐదు రోజుల నుండి బ్యాంకు సర్వర్లు పనిచేయకపోవడం ఎటిఎంలో డబ్బులు ఉన్న తీయడానికి పనిచేయకపోవడం అకౌంట్లో సొమ్ము ఉండి కూడా ఫోన్ పే చేయడానికి కూడా యూపీఐ పనిచేయడం లేదని డిస్ప్లే చేస్తున్నారు. దీంతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారతీయ స్టేట్ బ్యాంక్ సర్వర్ ఐదు రోజుల నుండి పూర్తిగా మొరాయించింది. ప్రతిరోజు 24 గంటల్లో ఏదో రెండు లేక మూడు గంటలు తప్ప మిగతా సమయంలో యూపీఐ పనిచేయడం లేదని చూపిస్తూనే ఉంటుంది. ఇదే రీతిలో మరికొన్ని ఏటీఎంల పరిస్థితి ఉంది. అదేమంటే అర్ధ ఏడాది లెక్కలతో సర్వర్లు పనిచేయడం లేదనే సమాధానం సంబంధిత బ్యాంకు అధికారుల నుండి వినిపిస్తోంది. అత్యవసర సమయంలో ఎకౌంట్లో ఉన్న సొమ్మును వివిధ ఖర్చులకు వినియోగించుకునేందుకు ప్రయత్నిస్తే ఫోన్ పేలు పనిచేయక, ఎటిఎంలో సర్వరూలేదని చూపిస్తుండటంతో ఖాతాదారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత బ్యాంకు అధికారులు లావాదేవీలను త్వరగా వచ్చిన పూర్తిచేసే సర్వర్ సక్రమంగా అమలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని ఖాతాదారులు కోరుతున్నారు.

డబ్బులు ఇవ్వలేదని అన్నపై కత్తితో దాడి

ప్రజాశక్తి - బేస్తవారిపేట



దాడిలో గాయపడ్డ పెద్దబాదుల్లా

అన్నను డబ్బులు అడిగినందుకు ఇవ్వలేదని తమ్ముడు కత్తితో దాడి చేసిన సంఘటన బేస్తవారిపేట పట్టణంలోని పోలేరమ్మ గుడి సమీపంలోని వామి దొడ్డిలో శనివారం రాత్రి 9 గంటల సమయంలో జరిగింది. పెద్ద బాదుల్లా అనే వ్యక్తి పోలేరమ్మ గుడి సమీపంలో వడ్డీ వద్ద గేదెలను కట్టేసుకునేందుకు వెళ్లగా సొంత తమ్ముడు చిన్నబాదుల్లా అక్కడే ఉన్నాడు. పేకాట మద్యానికి బానిసైన చిన్న బాదుల్లా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నానని నగదు తనకు చెల్లించాలని పెద్ద బాదుల్లాను అడిగాడు. అందుకు అన్న నిరాకరించడంతో కోపోద్రిక్తుడైన చిన్న బాదుల్లా మద్దుగతి తో దాడి చేశాడు. దాడిలో పెద్దబాదుల్లా తలకు తీవ్రమైన గాయం కావడంతో వెంటనే కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. తలకు తీవ్ర గాయం కావడంతో సుమారు ఐదు కుట్లు పడ్డట్లు సమాచారం. ఈ మేరకు కంభం ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది.


చిన్నారుల తాతయ్యను పరామర్శిస్తున్న మంత్రి గొట్టిపాటి

చిన్నారుల తాతయ్యకు పరామర్శ

ప్రజాశక్తి - పంగులూరు

ఆటలాడుకుంటూ ప్రమాదవశాత్తు నేల బావిలో పడి మరణించిన చిన్నారులు కందుల మణి శ్రీ బ్రహ్మారెడ్డి, కందుల సిద్ధురెడ్డి మృతికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. చిన్నారుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండలంలోని బూదవాడ గ్రామంలో శనివారం సాయంత్రం ప్రమాదవశాత్తు నేలబావిలో పడి మణి శ్రీ బ్రహ్మారెడ్డి, సిద్ధు రెడ్డి మరణించిన విషయం పాఠకులకు తెలిసిందే. చిన్నారుల మృతదేహాలకు శనివారం అద్దంకిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ శనివారం రాత్రి బూదవాడ గ్రామానికి చేరుకున్నారు. నేరుగా చిన్నారుల తాతయ్య అంజిరెడ్డి ఇంటికి వెళ్లి ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. రెండేళ్ల క్రితమే చిన్నారుల తండ్రి భాస్కరరెడ్డి మరణించాడు. ఇప్పుడు ఆయన కుమారులు ఇద్దరు ఒకేసారి మరణించడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులకు మంత్రి ధైర్యం చెప్పి పరామర్శించారు. ఆయన వెంట గ్రామ తెలుగుదేశం నాయకులు కొమ్మారెడ్డి సుబ్బారెడ్డి, శ్రీనివాసరెడ్డి, తెలుగుదేశం మండల అధ్యక్షుడు రావూరి రమేష్ బాబు, నాయకులు గుదిబండ్ల ఆదిరెడ్డి, కుక్కపల్లి ఏడుకొండలు, ఉన్నారు.

కంద ఆహారం తీసుకుంటే ఆరోగ్యం

ప్రజాశక్తి - అద్దంకి

వాణిజ్య పంటల్లో కంద ఒకటి. దీనిని ఎక్కువగా కూరగాయగాను, పచ్చళ్ల తయారీలోనూ వినియోగిస్తారు. తెలుగు రాష్ట్రాల్లో కంద పంటను సాగు చేస్తున్నారు. కృష్ణా, గుంటూరు, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఈ పంట అధికంగా సాగులో ఉందని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఉత్తరాది రాష్ట్రాల్లో కందను ఎక్కువగా ఆహారంగా తీసుకుంటారు. ఈ పంటను మే, జూన్ నెలల్లో నాటితే జనవరి, ఫిబ్రవరి నెలల్లో పక్వానికి వస్తుంది. ఎకరానికి 26 నుండి 30 టన్నుల వరకు దిగుబడి సాధిస్తున్నారు. మంచి విత్తనం, మేలైన యాజమాన్య పద్ధతులు అనుసరిస్తే 50 టన్నుల వరకు దిగుబడిని పొందవచ్చని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి కంద దుంపను ఆహారంలో బాగా చేసుకోవడానికి చాలా మంది నిర్లక్ష్యం చేస్తుంటారు. అయితే దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.

కందతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు

పోషకాల పరంగా మానవ దేహ నిర్మాణానికి, ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన పోషకాలు, ఖనిజ లవణాలు, విటమిన్లు కందలో పుష్కలంగా ఉన్నాయి. ఆధునిక యుగంలో వరుసగా 3 ఒలింపిక్స్‌లో 100 మీటర్ల పరుగులో 3 బంగారు పతకాలు నెగ్గి వరల్డ్ రికార్డ్ సృష్టించాడు ఉసేన్ బోల్ట్. అతడు తన ఫిట్నెస్ రహస్యం చెబుతూ తాను క్రమం తప్పకుండా కందతో చేసిన ఆహారం తీసుకుంటానని తెలిపారు. గుండె బలంగా ఉండేందుకు పొటాషియం చాలా అవసరం. కందను ఆహారంలో భాగం చేసుకుంటే గుండెకు కీడు చేసే కొవ్వును తగ్గించి రక్తపోటు, గుండెపోటు సమస్యలను దూరం చేస్తుంది. ఆయుర్వేదంలో మలబద్ధకం, మొలల నివారణలో దివ్య ఔషధంగా కందను వినియోగిస్తారు. కందలో పీచు పదార్థం అధికంగా ఉండటం వల్ల మధుమేహంతో బాధపడేవారికి ఉపయోగకరంగా ఉంటుంది. కందలో పిండి పదార్థాలు, ఖనిజ లవణాలు, విటమిన్ ఎ, విటమిన్ బి, ఒమెగా3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉంటాయి. చర్మం ముడత పడకుండా చేసి యవ్వనంగా ఉంచుతుంది. స్త్రీలలో నెలసరి ముందు వచ్చే ఇబ్బందులను తగ్గిస్తుంది. ఆరోగ్య సమస్యలతో సతమవుతున్న నేటి ఆధునిక జీవనంలో కంద పంట ప్రాముఖ్యతను తెలుసుకొని ఆహారంలో భాగం చేసుకుంటే అనేక సమస్యల నుంచి కాస్త ఉపశమనం లభిస్తుందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

వరద ప్రాంతాల్లో డీబీఆర్సీ సేవలు

ప్రజాశక్తి - బాపట్ల



కలెక్టర్‌ను కలిసిన డిబిఆర్సి బృందం

జిల్లాలో వరద తాకిడికి గురైన కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లో రూ.1.50కోట్లతో దళిత గిరిజన కుటుంబాలకు ఆర్థిక, ఆరోగ్య పరమైన సహాయక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు డిబిఆర్‌సి ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి అల్లాడి దేవ కుమార్ తెలిపారు. కలెక్టరేట్లో కలెక్టరు వెంకట మురళీకృష్ణను శనివారం కలిసి వివరించినట్లు దేవకుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ దళిత గిరిజనుల అభివృద్ధికి గత 32ఏళ్లుగా దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ద్వారా అనేక సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. వరదలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయాల్లో క్షేత్ర స్థాయిలో అణగారిన ప్రజల అవసరాలను గుర్తించి అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. ఇటీవల వరదలు ముంచెత్తిన కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లో 5వేల కుటుంబాలకు నిత్యావసర, గృహ అవసరల వస్తువులు అందజేసినట్లు తెలిపారు. మరో రూ.1.50కోట్లతో దళిత, గిరిజనులకు లబ్ది చేకూర్చే విధంగా కార్యక్రమాలు రూపొందించినట్లు తెలిపారు. లంక గ్రామాల్లో వరదల వలన ఉపాధి కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నవారిని ఎంపిక చేసిన 2వేల దళిత, గిరిజన కుటుంబాల ఖాతాల్లో నగదు జమ చేయనున్నట్లు తెలిపారు. ఆరోగ్య సమస్యలు దృష్టిలో వుంచుకొని స్వచ్ఛమైన నీరు, పారిశుద్ధ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎంపిక చేసిన 5వందల మందికి వాష్ సంబంధించిన పరికరాలను అందజేయనున్నట్లు తెలిపారు. డిబిఆర్సి చేస్తున్న సేవలను కలెక్టర్ అభినందించారని అన్నారు. కార్యక్రమంలో డిబిఆర్సి ప్రోగ్రామ్స్ డిప్యూటీ డైరెక్టర్ సిహెచ్ శామ్యూల్ అనిల్ కుమార్, ఉమా మహేశ్వరరావు, ట్రైనింగ్ కో ఆర్డినేటర్ హేమలత, ఏరియా కో ఆర్డినేటర్ వి భగవాన్ దాస్ పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా రాజకీయ ప్రమేయంతోనే....

పొదుపు సంఘాల విఓఎలుగా మగవాళ్లు

పొదుపు సంఘాల మహిళల అభ్యంతరాలు, విమర్శలు

ప్రజాశక్తి - వేమూరు

అంతరిక్ష, విమాన, నౌకాయానా రంగాల్లో సైతం ఆడవారు ముందంజలో ఉంటున్న ప్రస్తుత తరుణంలో డ్వాక్రా సంఘాలకు మగవారు విఓఎగా ఉండటం ఆశ్చర్యం కలిగిస్తుందని పలువురు మహిళలు పేర్కొన్నారు. కొల్లూరు మండలంలో ప్రస్తుతం మండల సమైక్య కేంద్రంలో నలుగురు పురుషులు యానిమేటర్లుగా పనిచేయటం విస్మయాన్ని కలిగిస్తుంది. వీరిలో బంజారా గ్రామ సమైక్య సంఘంతో పాటు ఈపూరు, కిష్కిందపాలెం, కొల్లూరులో మరో గ్రామైక సంఘానికి విఓఎలుగా పురుషులు యానిమేటర్లుగా ఉండటం సరైనది కాదని, నిబంధనలకు విరుద్ధంగా పురుషులు కొనసాగుతున్నారనే ఆరోపణలు చేస్తున్నారు. వాస్తవంగా జిఒ ప్రకారం గిరిజన ప్రాంతాలు, కొండ ప్రాంతాల్లోని తండాలకు మాత్రమే చదువుకున్న మహిళలు లేని ప్రాంతాల్లో పురుషులను యానిమేటర్లుగా నియమించుకునే అవకాశం ఉంది. కానీ సామాజికంగా అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో మగవారిని యనిమెటర్లుగా నియమించటం చట్ట వ్యతిరేకం. ప్రస్తుతం మహిళల్లో విద్యావంతులు ఉన్నారు. మహిళలు చేయాల్సిన పనిని పురుషులు చేయటం పట్ల పలువురు మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డ్వాక్రా గ్రూపుల్లో అనేక లావాదేవీలు, సంఘ సమావేశాలు, గ్రూపు సమావేశాలు జరుగుతూ ఉంటాయి. ఆ సమయంలో మహిళా యానిమేటర్లు మాత్రమే సమర్థవంతంగా మహిళలతో మాట్లాడి సమస్యలను పరిష్కరించగలరు. పురుష యానిమేటర్ల వలన గ్రూపు సభ్యులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. కొల్లూరు మండల సమైక్యలో పనిచేస్తున్న నలుగురు మగ యానిమేటర్లు, ఈపూరు గ్రామంలో పనిచేస్తున్న వ్యక్తి తన తల్లి అనారోగ్యం కారణంగా ఆమె స్థానంలో కొనసాగుతున్నాడు. కిష్కిందపాలెం గ్రామ సంఘంలో యానిమేటర్గా పనిచేస్తున్న వ్యక్తి అంగవైకల్యం కలిగి ఉండటం వలన కొనసాగిస్తున్నారు. కానీ కొల్లూరులో రెండు సంఘాలకు యానిమేటర్లుగా పనిచేస్తున్న ప్రసాదు, నాయక్ వలన గ్రామంలో అనేక సమస్యలు ఎదుర్కోవడమే కాక మహిళల నుండి ఆరోపణలు కూడా వ్యక్తం అవుతున్నాయి. 2019లో గత ప్రభుత్వ హయాంలోనే యానిమేటర్లుగా ఆడవారిని మాత్రమే నియమించమంటూ జిఒ కూడా జారీ అయింది. కానీ ఇప్పటికీ అలాగే కొనసాగడం అనేది అధికారులుగా ఉన్న పిడి, ఏసి, ఏపిఎం, సిసిల చేతువాటం వలన కొనసాగుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా ఆడవారిని గౌరవించి ఆ ఉద్యోగాలను మహిళలకే కేటాయించాలని డ్వాక్రా గ్రూప్ సంఘాలు, గ్రామస్తులు కోరుచున్నారు. ఈ విషయంపై ఏపిఎం రాము మాట్లాడుతూ ఎప్పటినుండో మండలంలో నలుగురు పురుషులు యానిమేటర్లుగా చేస్తున్న మాట వాస్తవమే అన్నారు. తాను బాధ్యతలు చేపట్టేనాటికే వాళ్లు విధుల్లో ఉన్నారని చెప్పారు. వీరిలో ఒకరు తల్లి స్థానంలో పనిచేస్తుండగా మరొకరు అంగవైకల్యం కలిగిన వారన్నారు. మిగిలిన ఇరువురు కొల్లూరులోని విఒఎగా పనిచేస్తున్నారని అన్నారు. ఎప్పటినుండో ఉన్నవారిని తాను మాత్రం కాదనటం దేనికనే దృక్పథంతో ఉండిపోయాను అన్నారు.

పశువుల్లో గొంతువాపు, గాలికుంటు వ్యాధి లక్షణాలు

ప్రజాశక్తి - అద్దంకి

వర్షాకాలంలో పశువులకు అనేక రకాలు వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది. వీటి లక్షణాలను సకాలంలో గుర్తిస్తే తగిన చికిత్స అందించి ప్రాణాలు కాపాడవచ్చు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో పశువుల్లో కనిపించే గొంతువాపు, గాలికుంటు వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను పశువైద్యులు సూచిస్తున్నారు. వర్షాకాలంలో పశువులకు వచ్చే జబ్బుల్లో గొంతువాపు వ్యాధి ప్రధానమైంది. సూక్ష్మజీవుల వల్ల వచ్చే ఈ వ్యాధి ఇతర పశువులకు కూడా వ్యాప్తి చెందుతుంది. కలుషిత నీరు, మేత ద్వారా రోగనిరోధక శక్తి తగ్గడం వల్ల ఈ వ్యాధి వస్తుంది. వ్యాధి బారిన పడ్డ పశువుల కంటి నుంచి నీరు, నోటి నుంచి చొంగకారుస్తుంటుంది. పశువు శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడుతుంది. గురక వంటి శబ్దం వస్తుంది. 104 నుంచి 106 డిగ్రీల వరకు జ్వరం ఉంటుంది. వ్యాధి లక్షణాలు కనిపించిన పశువును వెంటనే మంద నుంచి వేరు చేసుకోవాలి. సకాలంలో చికిత్స అందించకుంటే పశువు మరణించే ప్రమాదం ఉంది. వర్షాకాలంలో నేలలు తడిగా ఉండటం వల్ల గాలికుంటువ్యాధి సోకుతుంది. ఇది వైరస్ లేదా కలుషితమైన గాలి ద్వారా వస్తుంది. తల్లిపాల ద్వారా దూడలకు వస్తుంది. సెప్టెంబర్, అక్టోబర్ నెలలో ఈ వ్యాధి పశువులకు వచ్చే ప్రమాదం ఉంది. 3, 4 వారాల్లో బొబ్బలు పగిలి పుండ్లుగా మారుతాయి. చర్మం గరుకుగా మారి నోటి చిగుళ్లపై పొక్కులు ఏర్పడటంతో పశువులు మేత మేయలేవు. నీరసంగా ఉంటాయి. పశువుకు 104 నుండి 105 డిగ్రీల వరకు జ్వరం ఉంటుంది. పాడిగేదెలకు పాల దిగుబడి గణనీయంగా తగ్గిపోతుంది. ఎద్దుల్లో శక్తి తగ్గి అలసటకు గురై నీరసంగా మారుతాయి. వ్యాధి సోకిన పశువును మంద నుంచి ముందుగా వేరు చేయాలి. గిట్టల మధ్య పుండ్లకు పరమాంగనెట్ ద్రావణంతో శుభ్రం చేసి వేపనూనె పూయాలి. పశువుల వైద్యునికి సమాచారం అందించి వారి సూచనలు తప్పనిసరిగా పాటించాలి.


రిటైర్డు ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం

ఉపాధ్యాయులకు సత్కారం

ప్రజాశక్తి - అద్దంకి

అంతర్జాతీయ ఉపాద్యాయ దినోత్సవం సందర్భంగా మెయిన్ రోడ్డులోని ప్రియదర్శిని ఫర్నిచర్ షాప్ వద్ద జానపద కళాపీఠం, శ్రీ దాసభారతీయ జానపద కళాక్షేత్రం ,ఆధ్వర్యంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు నిమ్మరాజు నాగేశ్వరరావును శనివారం సన్మానించారు, ప్రముఖ కవి, రిటైర్డ్ టీచర్ చెన్నుపాటి రామాంజనేయులు మాట్లాడుతూ నిమ్మరాజు నాగేశ్వరరావు చాలా మంచివ్యక్తని, వృతి రీత్యా ఎంతో మంది విద్యార్థులను ఉన్నత విద్యా వంతులుగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ తరువాత సమాజ సేవలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. ఒక కవిగా ప్రముఖుల జీవిత చరిత్రలు రాస్తూ అనేక మందిచే మన్ననలు పొందుతున్నారని అన్నారు. విద్వాన్ జ్యోతి చంద్రమౌళి మాట్లడుతూ నాగేశ్వరరావును సన్మానించడం తమకు చాలా ఆనందంగా ఉందని అన్నారు, ముందుగా చెన్నుపాటి రామాంజనేయులు, జ్యోతి చంద్రమౌళి, రిటైర్డ్ ఆర్‌జెడి దేవపాలన శాలువాలతో సన్మానించారు, కార్యక్రమంలో సాహితీ విశ్లేషకులు అన్నమనేని వెంకటరావు, జానపద కళాక్షేత్రం అధ్యక్షులు చెన్నుపల్లి నాగేశ్వరరావు, బుద్ధిస్ట్ సొసైటీ అధ్యక్షులు తాళ్ళూరి బాబూరావు, రిటైర్డ్ టీచర్ షేక్ మస్తాన్, జ్యోతి కోటేశ్వరరావు, ప్రతిభామూర్తులు నిర్వహణ అధ్యక్షుడు పసుమర్తి చిన కోటయ్య పాల్గొన్నారు.


మహేంద్రను కలిసిన ఎపిఎం హరిబాబు

ప్రజలకు సత్వర సేవలు అందించాలి

ప్రజాశక్తి - వేటపాలెం

ప్రజలకు సత్వర సేవలు అందించడంలో అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని టిడిపి అధికార ప్రతినిధి ఎంఎం మహేంద్రనాద్ పేర్కొన్నారు. వెలుగు ఎపిఎంలు కడెం హరిబాబు, అంజిబాబు మర్యాద పూర్వకంగా శనివారం కలిశారు. శాలువాతో సత్కరించారు. ప్రజలు సేవలందించడంలో మంచిపేరు తెచ్చుకోవాలని సూచించారు.


పోలీసులు స్వాధీనం చేసుకున్న బియ్యం వాహనం

50 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - కారంచేడు

మండలంలోని స్వర్ణ గ్రామంలో ఒక టాటా ఏసీ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 50 బస్తాల రేషన్ బియ్యాన్ని ఇన్చార్జి ఎస్ఐ సురేష్ శనివారం స్వాధీనం చేసుకున్నారు. సాధారణ తనిఖీల్లో భాగంగా స్వర్ణలో వాహనాల తనికీ చేస్తున్న పోలీసులకు అనుమానస్పదంగా ఉన్న టాటా ఏసీ వాహనాన్ని ఆపి పరిశీలించారు. రేషన్ బియ్యం లోడుతో ఉండటంతో స్వాధీనం చేసుకున్నారు. వాహనం నడుపుతున్న డ్రైవర్ గోపిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చీరాల నుండి అద్దంకి వెళుతున్నట్లుగా పోలీసులు చెప్పారు. బియ్యం వాహాన్ని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు.

'లింగ నిర్ధారణ'ను వెల్లడించడం నేరం

కలెక్టర్ జె.వెంకటమురళి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

గర్భస్థ పిండ లింగ నిర్ధారణను వెల్లడించడం నిషేధమని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. అలా వెల్లడిస్తే నేరమని పేర్కొన్నారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ, వెల్లడి, లింగ ఎంపిక నిషేధంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం శనివారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వెల్లడిని అరికట్టేలా అధికారులు డికాయ్ ఆపరేషన్ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. డికాయ్ ఆపరేషన్‌లో పోలీసులను చేర్చాలని, స్కానింగ్ ఫలితాలు వెల్లడించే వారిని కఠినంగా శిక్షించాలన్నారు. అల్ట్రా స్కానింగ్ సెంటర్ యజమానులకు చట్టంపై అవగాహనతో పాటు శిక్షణ ఇవ్వాలన్నారు. జిల్లాలోని ప్రైవేట్ వైద్యులను సమావేశపరిచి చట్టంపై అవగాహన కల్పించాలన్నారు. అలాగే ఆర్‌ఎంపిలకు శిక్షణ, ఉల్లంఘనపై హెచ్చరికలు జారీ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలకు శిక్షణ ఇచ్చి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాస్థాయిలో టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటు అవసరమన్నారు. 24 గంటలు పనిచేయాలని, సమాచారం ఇచ్చిన వెంటనే చర్యలకు ఉపక్రమించేలా వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ జె.వెంకటమురళి

అబార్షన్ల కోసం డాక్టర్లు విధిగా అనుమతులు పొందాల్సిందేనని కలెక్టర్ చెప్పారు. లింగ నిర్ధరణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని ప్రజలకు తెలియపరచాలన్నారు. డ్రగ్ ఇన్స్పెక్టర్లను కమిటీలో సభ్యులుగా చేర్చాలన్నారు. గర్భిణులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. అబార్షన్ చేయించుకోడానికి బాపట్ల నుంచి ఇతర జిల్లాలకు వెళ్లే వారిపై నిఘా ఉంచాలన్నారు. పొరుగు జిల్లాల కలెక్టర్ల దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లాలన్నారు. అబార్షన్‌కు సంబంధించిన ఔషధాల వినియోగంలో విధిగా డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ ఉండాలన్నారు. ఔషధాల దుకాణాలపై డ్రగ్ ఇన్స్పెక్టర్ల నియంత్రణ ఉండాలని, గైనకాలజిస్ట్ ప్రిస్క్రిప్షన్ ఉన్న వారికే ఔషధాలు విక్రయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అల్ట్రా స్కానింగ్ సెంటర్ పునరుద్ధరణపై పక్కాగా పరిశీలన ఉండాలన్నారు. చట్టంపై అవగాహన కల్పిస్తూ రైల్వే స్టేషన్, బస్టాండ్ తదితర పబ్లిక్ ప్రదేశాలలో ప్రచార పత్రాలు, గోడపత్రాలు ఉంచాలన్నారు. అలాగే థియేటర్లు, టీవీ చానల్స్ లలో ప్రచారం చేయాలన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలలో గర్భస్థ పిండ లింగ నిర్ధరణను వెల్లడిస్తే సదరు వ్యక్తులను కఠినంగా శిక్షించాలని జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి.వాణి చెప్పారు. డికాయ్ ఆపరేషన్ జరగాలన్నారు. హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విధులు నిర్వహిస్తే బాధ్యత తీరిపోతుందనే భావన విడిచిపెట్టి నిజాయితీ, మానవతా దక్పథంతో అధికారులు పని చేయాలన్నారు. లింగ నిర్ధారణ వెల్లడించడం, అబార్షన్ చేయడంపై గర్భిణుల తల్లిదండ్రులు, బంధువులు నాయకులతో రాజీ పడుతున్నారని వివరించారు. రాజీ పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. స్కానింగ్ సెంటర్ల పునరుద్ధరణ సమయంలో నిశితంగా పున పరిశీలన చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ చేయాలన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా అధికారులు పనిచేయాలన్నారు. షాడోస్ ఎన్జీవో డైరెక్టర్ డాక్టర్ డేవిడ్‌సన్ సాల్మన్ చేసిన పలు సూచనలపై అధికారులు చర్చించారు. సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ విఠలేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, డిసిహెచ్ఎస్ శేషు కుమార్,డాక్టర్ వెంకటేశ్వర్లు, ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారిని రోహిణి రత్నశ్రీ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా

డాక్టర్ నూకసాని బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-శింగరాయకొండ

రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా డాక్టర్ నూకసాని బాలాజీ శనివారం విజయవాడలోని ఆటోనగర్ వద్ద ఉన్న కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. శనివారం ఉదయం బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్య ప్రసాద్, డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌రావు, ముత్తుముల అశోక్‌రెడ్డి, బిఎన్.విజయ కుమార్, ఏలూరి సాంబశివరావు, ఎంఎం.కొండయ్య, డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, బీద రవిచంద్ర, గూడూరి ఎరిక్షన్‌బాబుతో పాటు ఒంగోలు పార్లమెంటు నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి డాక్టర్ నూకసాని బాలాజీకి శుభాకాంక్షలు తెలియజేశారు.



నూకసానికి శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మోటార్లు పంపిణీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి దినపత్రికలో ఈ నెల 4న 'జల కలే' అనే శీర్షికతో వార్త ప్రచురితమైంది. ఈ వార్తకు జిల్లా నీటి యాజమాన్య సంస్థ సంచాలకులు జి.జోసెఫ్ కుమార్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలకళ పథకం ద్వారా యర్రగొండపాలెం క్లస్టర్ పరిధిలోని దొనకొండ, పుల్లలచెరువు, త్రిపురాంతకం మండలాల్లో మంజూరైన మోటార్ల సరఫరా కొరకు ప్రభుత్వం సిల్వర్ కంజూమర్ ఎలక్ట్రికల్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ మరియు డెక్కన్ ఇండస్ట్రీస్ వారికి అనుమతి ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం వారికి ఇచ్చిన ఒప్పందం గడువు ముగిసినందున మోటార్లు మంజూరు చేయలేదని తెలిపారు. ప్రభుత్వం వారు తిరిగి నూతన మార్గదర్శకాలను పంపిన వెంటనే మోటార్ల సరఫరా విషయంలో చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పెండింగ్ వేతనాలు చెల్లించండి

- విఒఏ సంఘం జిల్లా కమిటీ డిమాండ్
- కలెక్టరేట్ వద్ద విఒఏల ధర్నా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

విఒఏల ఆరు నెలల వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని ఆ సంఘం జిల్లా కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విఒఏల సమస్యలపై శనివారం ఒంగోలులో ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. కార్యక్రమానికి విఒఏ సంఘ జిల్లా అధ్యక్షులు ఎం.గంగాధర్ అధ్యక్షత వహించి మాట్లాడారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం విఒఏల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తుందని, జిల్లాలో వందల సంఖ్యలో విఒఏలను తొలగించారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి తొలగించిన విఒఏలను వెంటనే విధులలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆరు నెలల నుంచి వేతనాలు రాక విఒఏలు నానా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే వేతనాలు చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, 15 సంఘాల లోపు ఉన్న



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న విఒఏలు

విఒఏ లకు పెండింగ్ వేతనాలు చెల్లించాలన్నారు. సమస్యలపై దృష్టి పెట్టి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విఒఏలతో ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, విఒఏ సంఘం ఉపాధ్యక్షులు దూదేకుల జెరీనా, కాశీరత్నం, అజారాబీ, శ్రీదేవి, భ్రమరాంబ, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

'కొత్త' కిక్కు!

రాష్ట్రంలో అధికారంలో కొచ్చిన కూటమి ప్రభుత్వం మద్యం వ్యాపారాన్ని తిరిగి ప్రైవేట్ రంగంలోకి తెస్తూ రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం పాలసీని ఖరారు చేసింది. ఈ మేరకు ప్రకాశం జిల్లాలో 171, బాపట్ల జిల్లాలో 117 మద్యం దుకాణాల ఏర్పాటు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. రెండేళ్ల కాల పరిమితితో మద్యం దుకాణాల కోసం లైసెన్స్‌లు ఇవ్వనున్నారు. ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా చేసుకునే వెసులుబాటు కల్పించారు. మద్యం షాపుల కోసం దరఖాస్తు చేసుకునేవారు ఒక్కో షాపునకు రూ.2 లక్షలు చొప్పున నాన్ రిఫండబుల్ రుసుం చెల్లించాల్సి ఉంటుంది. ఈ నెల 11న మద్యం షాపులకు లాటరీ తీసి లైసెన్సులు ఇస్తారు. ఈ నెల 12 నుంచి కొత్త మద్యం దుకాణాలు అందుబాటులోకి వస్తాయి. ఇప్పటికే అధికారపార్టీ నేతలు తమ ప్రాంతాల్లో ఉన్న అదాయ వనరులపై దృష్టి పెట్టారు. ఇసుక అక్రమ అమ్మకాలు చేస్తున్నారు. రేషన్ బియ్యం అక్రమ అమ్మకాలు సాగిస్తున్నారు. కొత్తగా మద్యం దుకాణాలు వచ్చాయి. నియోజకవర్గాల వారీగా మద్యం సిండికేట్‌గా ఏర్పడుతున్నారు. ఇప్పటికే మద్యం వ్యాపారాల్లో ఉన్న అధికారపార్టీ నేతలు, వారి అనుచరులు ప్రజాప్రతినిధులతో మాట్లాడుకొని కూటమిగా ఏర్పడుతున్నారు. నెలవారీగా దండిగా ఆదాయం వచ్చే మద్యం దుకాణాలను చేజిక్కించుకునేందుకు పావులు కదుపుతున్నారు. ప్రైవేట్ రంగంలో మద్యం దుకాణాలు వస్తున్న నేపథ్యంలో అధికారం అండగా గతంలో మాదిరిగానే గ్రామాలు, వార్డుల్లో బెల్ట్ షాపులు కూడా రానున్నాయి.



లక్షలు రూపాయలు పెట్టుబడి పెట్టలేని వారు తమ ప్రాంతాల్లో బెల్ట్ షాపుల కోసం ఇప్పటి నుంచే నేతలను ప్రసన్నం చేసుకొని వారి నుంచి మాట తీసుకుంటున్నారు. మద్యం దుకాణాల ఏర్పాటు చాలా ఖర్చుతో కూడుకుంది అయిన క్రమంలో పెట్టుబడిని రాబట్టుకుని లాభాల కోసం రానున్న రోజుల్లో దుకాణాల లైసెన్స్ పొందిన వారే యథేచ్ఛగా బెల్ట్ షాపులు పెడతారన్న ఆందోళన మహిళల్లో వ్యక్తమవుతోంది.

గత నెలలో సంభవించిన వరద విపత్తులో చిక్కుకున్న గ్రామాలలోని బాధితులు అందరికీ నష్టపరిహారం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. బాపట్ల జిల్లాలోని కొల్లూరు, భట్టిప్రోలు, రేపల్లె మండలాలలోని 24 గ్రామాలు వరద విపత్తునకు గురయ్యాయి. నీట మునిగిన గృహాలన్నింటికీ ప్రభుత్వం పరిహారం ప్రకటించినప్పటికీ జరిగిన నష్టానికి సరిపడా పరిహారం రాలేదని చెబుతున్నారు. నష్టపోయిన గృహాలకు పరిహారం అందే చర్యలు తీసుకోవాలి. పంట నష్టం వాటిల్లిన రైతులందరికీ కూడా పరిహారం వచ్చేలా చూడాల్సి ఉంది. తమకు నష్టపరిహారం రాలేదని ఇప్పటికే లంక గ్రామాల ప్రజలు అధికారులకు ఫిర్యాదులు చేశారు. అధికారుల లెక్కల ప్రకారం 400 మందికి పరిహారం అందలేదని తెలుస్తోంది. వరద బాధితులు ఇంకా ఉన్నారు. సంబంధిత అధికారులు మరోసారి క్షేత్రస్థాయి పరిశీలించి న్యాయం జరిగేలా చూడాలి.

పంట సాగు కోసం కృష్ణా, పశ్చిమ డెల్టాలోని ఆయకట్టు చివరి భూములన్నింటికీ సాగునీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. వర్షాలు పడి అన్ని జలాశయాలు నిండినప్పటికీ ఖరీఫ్ సీజన్‌కు సరిపడా సాగునీటి సరఫరా జరగడం లేదు. కాలువ చివరి భూములకు నీరు చేరడం లేదు. సాగునీటి కాల్వల మరమ్మత్తులు జరగక, పూడికతీత, తూటికాడ తొలగింపు పనులు చేయని కారణంగా సాగునీటి సరఫరా లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో పాటు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కాల్వలు దెబ్బ తిన్నాయి. పంట కాల్వలు పటిష్టం చేసి, గట్లు బలోపేతం చేయాల్సి ఉంది.

అధికారం అండగా సాగుతున్న ఇసుక అక్రమ రవాణా దారులపై ఎలాంటి చర్యలు లేనందున యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. ఇసుక అక్రమార్కులకు జరిమానాలు విధిస్తూ డిమాండ్ నోటీసులు ఇవ్వడం తప్ప చర్యలు శూన్యంగా ఉంది. ప్రభుత్వ భూముల్లో ఉన్న ఇసుకను అక్రమ మార్గాల్లో తరలిస్తున్నారు. పెద్దపెద్ద ఇసుకగుట్టలు మాయమయ్యాయి. స్లూయిట్ కట్ కట్టలు, కాలువ, చెరువు కట్టలను యథేచ్ఛగా కొట్టేస్తున్నారు. ఇసుక తరలింపుల గురించి అధికారుల దృష్టికి వచ్చినప్పుడల్లా వారు రావడం ఎంత మేర ఇసుక, బుసక తరలించారో తెలుసుకోవడం ఇసుక అక్రమార్కులను గుర్తించి జరిమానాలు వేస్తూ నోటీసులు ఇవ్వడం చేస్తున్నారు తప్ప వారి నుంచి జరిమానాలో కొద్ది మొత్తం కూడా వసూలు చేసిన దాఖలాలు లేకుండా పోయాయి. కాగా పట్టా భూములు, డీకేటీ భూముల్లో ఇసుక తవ్వకాలకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతించింది. ఈ మేరకు తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. భూ యజమానులు నిబంధనల మేరకు ఇసుక విక్రయాలు చేసుకోవచ్చునని చెబుతున్నారు. విధివిధానాలు ఖరారు కావాల్సి ఉంది. ఇసుక సమస్య తీవ్రంగా ఉండటం వలన భవన నిర్మాణ కార్మికులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. దేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉచిత ఇసుక ఇస్తామని ప్రకటన చేశారు గానీ ఆచరణలో అమలు కావటం లేదు. ట్రాక్టరు ఇసుక రూ.7200 రేటు పలుకుతుందని చెబుతున్నారు. ఇసుక కొరత, అధిక ధరల కారణంగా భవన నిర్మాణాలు ఆగిపోయి ఆ రంగంలోని కూలీలు ఉపాధి కోల్పోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉచిత ఇసుకను సరఫరా చేసి భవన నిర్మాణ కార్మికుల ఉపాధి కల్పించాల్సి ఉంది.

- ప్రజాశక్తి, బాపట్ల జిల్లా